



నేటి దినపత్రిక

# సూర్య

www.suryaa.com

19 వ వసంతంలోకి ...

రంగారెడ్డి వికారాబాద్ మేడ్చల్

ఆదివారం 19 అక్టోబర్ 2025 పేజీలు 13


## బీసీ రిజర్వేషన్లు చట్టసభలో

# అమలు చేయాలి

- మంత్రి జూపల్లి కృష్ణారావు



ఆమనగల్లు మేజర్ న్యూస్ (అక్టోబర్ 18) బీసీ రిజర్వేషన్లను చట్టసభలో అమలు చేయాలని ఎక్సైజ్ శాఖ మంత్రి జూపల్లి కృష్ణారావు తెలిపారు. శనివారం ఆమనగల్లు పట్టణంలో బీసీ రిజర్వేషన్ల బంద్ లో ఆయన కల్వకుర్తి ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి తో కలిసి పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ 2018లో కెసిఆర్ సమగ్ర సర్వే చేశారే తప్ప, కుల గణన చేయలేదని విమర్శించారు. మిగతా 2లో

# బంద్ సక్సెస్ ...!

● 42 శాతం రిజర్వేషన్లు ఇవ్వాలని కదం తొక్కిన బీసి సంఘాలు, వివిధ పార్టీల నేతలు ● రోడ్లపై బైఠాయింపు, ర్యాలీలు, నిరసనలు ● బంద్‌తో స్తంభించిన జిల్లా,డిపోలకే పరిమితమైన బస్సులు, ఎక్కడిక్కడే ఆగిన రవాణా వ్యవస్థ ● రోడ్లపైకి చేరి వాహనాలను అడ్డుకున్న పలు పార్టీల నేతలు ● తెరుచుకోని దుకాణాలు, స్కూల్స్, కాలేజీలకు సెలవు ● తెలంగాణ బంద్‌కు అన్ని వర్గాల నుంచి మద్దతు



రంగారెడ్డి, జిల్లా ప్రతినిధి మేజర్ న్యూస్ (అక్టోబర్18) : 42 శాతం బీసీల రిజర్వేషన్లపై హై కోర్టు స్టే ఇవ్వడాన్ని నిరసిస్తూ బీసీ జేఏసీ నిర్వహించిన తెలంగాణ బంద్ శనివారం విజయవంతమైంది. వివరాలు మొయిన్ 7లో

## పురుగులు పట్టిన బియ్యం ఎలా తినాలి...

▶▶ నాణ్యమైన బియ్యంను పంపిణీ చేయాలి ▶▶ గాజీపూర్ మాజీ సర్పంచ్ వీరప్ప





పెద్దేముల్,మేజర్ న్యూస్ (అక్టోబర్ 18): రాష్ట్ర ప్రభుత్వం రేషన్ దుకాణాల ద్వార పేదలకు పంపిణి చేస్తున్న బియ్యంలో పురుగులు, ఉల్లెడ పట్టిన బియ్యం పంపిణి చేస్తే ప్రజలు ఏలా తింటారని గాజీపూర్ మాజీ సర్పంచ్ తలారి వీరప్ప మండిపడ్డారు. శనివారం పెద్దేముల్ మండల గాజీపూర్ గ్రామంలో మిగతా 3లో






## బీసీ రిజర్వేషన్ల అమలుకు కాంగ్రెస్ కట్టుబడి ఉన్నది...

- మేడ్చల్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జీ తోటకూర వజ్రేష్ యాదవ్ - ధర్నాలో పాల్గొన్న తోటకూర వజ్రేష్ యాదవ్

**మేడిపల్లి, మేజర్ న్యూస్ (అక్టోబర్ 18):** తెలంగాణలో బీసీలకు స్థానిక సంస్థల ఎన్నికలలో 42 శాతం రిజర్వేషన్ల కోసం విడుదల చేసిన జీవోకు చట్టబద్ధత కల్పించి స్థానిక సంస్థల ఎన్నికలు వెంటనే నిర్వహించాలని కోరుతూ శనివారం బీసీ బంద్‌లో భాగంగా బోడుప్పల్ కార్పొరేషన్ అధ్యక్షుడు పోగుల నరసింహా రెడ్డి అధ్వర్యంలో బోడుప్పల్ అంబేద్కర్ విగ్రహం నుండి ఉప్పల్ డిపో వరకు ర్యాలీ నిర్వహించారు. మిగతా 3లో







## అనుమతులు లేకుండా చికెన్ వ్యర్థాలను తరలిస్తే చర్యలు తప్పవు మున్సిపల్ కమిషనర్ శంకర్

ఆమనగల్లుమేజర్ న్యూస్ ( అక్టోబర్ 18) పట్టణంలోని చికెన్ షాపుల్లో లభించే వ్యర్థాలను అనుమతులు లేకుండా తరలిస్తే చర్యలు తప్పవు అని మున్సిపల్ కమిషనర్ శంకర్ హెచ్చరించారు. శనివారం పట్టణంలోని చికెన్ షాప్ ల్లో లభించే వ్యర్థాలను అనుమతులు లేకుండా తరలిస్తున్న అంజద్ అనే వ్యక్తిని గుర్తించి రూ. 18, వేల జరిమానా విధించినట్లు ఆయన పేర్కొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ చికెన్ వ్యర్థాలను అనుమతులు లేకుండా రవాణా చేస్తే చర్యలు తప్పవని మున్సిపల్ కమిషనర్ శంకర్ సూచించారు. ఆయన వెంట శానిటరీ ఇన్స్పెక్టర్ రమేశ్, సిబ్బంది రామకృష్ణ, మహబూబ్, గోపాల్, చిట్టీబాబు ఉన్నారు.



# షాద్‌నగర్‌లో బంద్ ప్రశాంతం



- మూతపడిన దుకాణాలు, నిలిచిన ఆర్టీసి సేవలు
- పోటాపోటీగా బంద్‌లో పాల్గొన్న రాజకీయ పార్టీలు
- బిల్లు ఆలస్యంపై ధ్వజమెత్తిన ఎమ్మెల్యే శంకర్



షాద్‌నగర్, మేజర్‌న్యూస్ (అక్టోబరు 18): తెలంగాణ బీసి బంద్ పిలుపు నేపథ్యంలో శనివారం తెల్లవారు జామునుండే షాద్‌నగర్ పట్టణంలో బంద్ ప్రబావం కనబడింది. ఉదయం నాలుగు గంటలకే కాంగ్రెస్ శ్రేణులు పట్టణంలోని ఆర్టీసి బస్‌స్టాండ్ ఎదుట బైఠాయించి బస్సులను బయటకు వెల్లకుండా అడ్డుకున్నారు. బంద్ కారణంగా ఉదయం నుండి మధ్యాహ్న సమయం వరకు వ్యాపారులు స్వచ్ఛందంగా తమ వ్యాపార సముదాయాలను మూసివేసి బంద్‌కు మద్దతు పలికారు. బీసి రిజర్వేషన్ బిల్లు ఆలస్యంపై నిర్వహిస్తున్న బంద్ కార్యక్రమంలో అధికార కాంగ్రెస్ పార్టీతో పాటుగా బీజేపి, బీఆర్ఎస్, సిపిఎం, సిపిఐ, బీసిసేన, జేఏసి, విద్యార్థి సంఘాలు, ప్రజా సంఘాలు, బీఎస్పి సహా పలు పార్టీల నాయకులు పోటాపోటీగా పాల్గొన్నారు. కాంగ్రె స్ శ్రేణులు పలు రాజకీయ పార్టీలు, సంఘాల నేత లతో కలసి షాద్‌నగర్ పట్టణంలో బారీ ర్యాలీ నిర్వహించారు. బంద్‌లో షాద్‌నగర్ ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ పాల్గొని పూర్తి మద్దతు తెలిపారు. ఈ సందర్బంగా పోలీసులు ఎమ్మెల్యే శంకర్‌ను అదుపులోనికి తీసుకుని పోలీస్‌స్టేషన్‌కు తరలించారు. బంద్ కార్యక్రమంలో పాల్గొన్న ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ మాట్లాడుతూ 42 శాతం బీసి రిజర్వేషన్లను బీజేపి పార్టీ, కేంద్ర ప్రభుత్వం పూర్తిగా వ్యతిరేఖిస్తుందన్నారు. స్థానిక ఎన్నికల్లో ఆ పార్టీకి ప్రజలు తగిన గుణపాఠం చెప్పాలని పిలుపునిచ్చారు. అసెంబ్లీలో 42 శాతం రిజర్వేషన్ కోసం ఏకగ్రీవ తీర్మాణం చేసి గవర్నర్‌కు పంపితే నేటి వరక పెండింగ్‌లోనే పెట్టారన్నారు. బిల్లులో ఎవైనా తప్పులు ఉన్నా వెనక్కి ఇవ్వకుండా కాలయాపన చేస్తున్నారని మండిపడ్డారు. బీసిలకు 42 శాతం రిజర్వేషన్‌లను అమలు చేయించడంలో బీజేపికి బాధ్యత లేదా అని ప్రశ్నించారు. బీజేపి నాయకులు చేతకాని వారయితే కాదు కదా అని తనదైన శైలిలో విమర్శించారు. అనంతరం సిపిఎం నాయకుడు ఎన్ రాజు మాట్లాడుతూ గవర్నర్ బిల్లు పంపి మూడు నెలలు దాటు తున్నా స్పందించక పోవడం వెనక ఆంతర్యం ఏమిటన్నారు. బిల్లు అంశంలో కేంద్ర ప్రభుత్వం అవలంబిస్తున్న చర్యలను తప్పు పట్టారు. బీసి బిల్లు విషయంలో బీజేపి గట్టిగా ప్రయత్నించ క పోతే ప్రజల ముందు దోషిగా



నిలబడాల్సి వస్తుందన్నారు. రాష్ట్రంలో బీజేపి నాయకుల వరస చూస్తుంటే నవ్వోస్తుందన్నారు. బీసి నాయకులు చంద్రశేఖర్ అప్ప, వరలక్ష్మి మాట్లాడుతూ బీసి బిల్లు ఆమోదం పొందే వరకు పోరాటాలు ఆపమన్నారు. తమతో బిల్లు ఆమోదం కోసం కలసి వస్తున్న రాజకీయ, ప్రజా సంఘాల, విద్యార్థి సంఘాల, జేఏసి నాయకులకు వారు దన్యావాదాలు తెలిపారు. బీసి జేఏసి నాయకుడు టిజి శ్రీనివాస్ మాట్లాడుతూ తెలంగాణ ఉద్యమాన్ని తలపించేలా అన్ని వర్గాల వారు బీసి రిజర్వేషన్ల అంశంలో క లసి రావడం శుభశూచికమన్నారు.

## బీసీ రిజర్వేషన్లు చట్టసభలో
# అమలు చేయాలి





**మొదటిపేజీ తరువాయి...** కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక బిసి కులాల గణన చేయడం జరిగిందన్నారు. ఆర్థికంగా సామాజికంగా ఎదిగేందుకు బీసీలకు 42 శాతం పెంచాలని అసెంబ్లీలో తీర్మానం చేసి గవర్నర్ కు పంపించడం జరిగిందన్నారు. పార్లమెంటులో ఆమోదించకుండా అడ్డుకోవడం ఎంతవరకు సమంజసం అన్నారు. రాజ్యాంగాన్ని వందసార్లు మార్చడం జరిగిందని, బీసీ రిజర్వేషన్లపై ఎందుకు రాజ్యాంగం మార్చకూడదని ప్రశ్నించారు. బిసి రిజర్వేషన్లు సాధించేవరకు పోరాటం సాగిద్దామని ఆయన తెలిపారు. కల్వకుర్తి ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి మాట్లాడుతూ బీసీ రిజర్వేషన్లకు రాష్ట్ర ప్రభుత్వం కట్టుబడి ఉందని అందుకోసం తమ సంపూర్ణ మద్దతు ఉంటుందని పేర్కొన్నారు. కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్యే జైపాల్ యాదవ్, జాతీయ బీసీ కమిషన్ మాజీ సభ్యులు ఆచారి, బీసీ, ప్రజా సంఘాలు, వివిధ పార్టీల నాయకులు పాల్గొన్నారు.

## మేము వెనుకబడి ఉన్నాం, పార్టీలకు అతీతంగా బీసీలకు మద్దతు ఇవ్వండి : మేకం శంకర్



యాచారం, మేజర్ న్యూస్ (అక్టోబర్ 18): 78 ఏళ్ల స్వాతంత్ర భారతంలో వెనుకబడి ఉన్నారంటే ఒక్క బీసీలే అని, ఏ రంగంలో తమ ప్రాధాన్యత లేదని నంది వనపర్తి మాజీ వార్డు మెంబర్ మేకం శంకర్ ముదిరాజ్ ఆవేదన వ్యక్తం చేశారు. శనివారం రోజు బీసీల బంద్ కార్యక్రమంలో భాగంగా బీసీలకు మద్దతు పలికిన అందరికీ కృతజ్ఞతలు తెలుపుతూ మాట్లాడిన శంకర్... ఒక్క జనాభాలో మాత్రమే అధికంగా ఉన్నామని, మరే ఇతర రంగాల్లో తమ ఉనికి శూన్యమని అన్నారు. ప్రభుత్వాలు మారుతున్నా, బీసీలపై అభిప్రాయాలు మారడం లేదని, తమకు న్యాయం చేయడంలో అందరూ విఫలమయ్యారని ఆరోపించారు. బీసీ సోదరులంతా ఇకనైనా ఆలోచించి ముందడుగు వేయాలని, తమ హక్కుల సాధన కోసం పోరాటం చేయాలని పిలుపునిచ్చారు. ప్రతి ఒక్కరు పార్టీలకు అతీతంగా ముందుకు నడవాలన్నారు. అందరు తమకు సహకరించాలని కోరారు.

# ఇదేనా ప్రజా పాలన అంటే

- నెలల తరబడి పొంగుతున్న డ్రైనేజీ
- శ్రీరామ కాలనీ పారిశుద్ధ్యంపై ఎమ్మెల్యే సబితా ఇంద్రారెడ్డి ఆగ్రహం



జల్ పల్లి, మేజర్ న్యూస్ (అక్టోబర్ 18): ప్రజల సమస్యలు పట్టించుకోని కాంగ్రెస్ ప్రభుత్వం పేరుకే ప్రజా పాలన నిర్వహించిందని, నెలల తరబడి డ్రైనేజీ సమస్యతో ప్రజలు ఇబ్బంది పడడం, ఇదేనా ప్రజా పాలన అంటే అని మాజీ మంత్రి, మహేశ్వరం ఎమ్మెల్యే సబితా ఇంద్రారెడ్డి ప్రభుత్వాన్ని ప్రశ్నించారు. జల్ పల్లి మున్సిపాలిటీ శ్రీరామ కాలనీ 20వ వార్డులో గత కొన్ని నెలలుగా డ్రైనేజీ సమస్యతో స్థానిక ప్రజలు ఇబ్బంది పడుతున్నారని తెలుసుకున్న ఎమ్మెల్యే సబితా ఇంద్రారెడ్డి శనివారం స్థానిక బిఆర్ఎస్ నాయకులతో కలిసి శ్రీరామ కాలనీలో పర్యటించి అక్కడి సమస్యలను ప్రజలను అడిగి తెలుసుకున్నారు. నెలల తరబడి డ్రైనేజీ సమస్య పరిష్కారం కాకపోవడంతో మున్సిపల్ అధికారులపై ఎమ్మెల్యే సబితా ఇంద్రారెడ్డి ఆగ్రహం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ. ప్రజల సమస్యలు, వారి సంక్షేమమే ప్రథమ కర్తవ్యం అని, వాటిని పరిష్కరించే దిశగా కృషి చేస్తానని అన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం నిర్వహించిన ప్రజా పాలనలో పారిశుద్ధ్యం పడకేసిందని, జల్ పల్లి మున్సిపాలిటీ శ్రీరామ కాలనీలో గత కొన్ని నెలలుగా డ్రైనేజీ సమస్యతో ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతుంటే సమస్యను ఎందుకు పరిష్కరించలేదని అధికారులను ప్రశ్నించారు. వెంటనే శ్రీరామ కాలనీ



20వ వార్డులో ఉన్న అవుట్లెట్ సమస్యను పరిష్కరించి, రోడ్లకు డిపిఆర్ రెడీ చేయాలని ఆదేశించారు. భవిష్యత్తులో ఎలాంటి సమస్య రాకుండా చూడాలని అధికారులకు సూచించారు. ఈ కార్యక్రమంలో జల్ పల్లి మున్సిపాలిటీ బిఆర్ఎస్ కో ఆప్షన్ సభ్యులు సూర్ రెడ్డి కృష్ణారెడ్డి, జల్ పల్లి మున్సిపాలిటీ వర్కింగ్ ప్రెసిడెంట్ షర్ఫుద్దీన్ హామేద్, బీసీ సెల్ అధ్యక్షులు ఉస్కేమూరి నిరంజన్, యూత్ వింగ్ వర్కింగ్ ప్రెసిడెంట్ యంజాల అర్జున్, మాజీ ఎంపీటీసీ దూడల శ్రీనివాస్ గౌడ్, సోషల్ మీడియా ఇన్చార్జ్ సయ్యద్ అజ్జు, సీనియర్ నాయకులు నవపేట్ ఆంజనేయులు, మతిన్, సిద్దు, సాదిక్, షేక్ మొహమ్మద్, ఆరిఫ్, మక్దూం పటేల్, అజీమ్ ఖాన్, ఫైసల్ ఖాన్, సలీం, వాసు బాబు, గణేష్ ముదిరాజ్, మహిళ ఉపాధ్యక్షురాలు కర్నాటి పద్మ, స్థానిక ప్రజలు సత్యమ్మ, లక్ష్మి, బిఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## రోడ్డు పనులు పరిశీలించిన జలపల్లి నరేందర్



శంషాబాద్, మేజర్ న్యూస్ (అక్టోబర్ 18) : శంషాబాద్ మున్సిపల్ పరిధిలో సాతంరాయి 2వ వార్డులో సుమారు 20,00000 ఇరవై లక్షల రూపాయల మున్సిపల్ నిధుల వ్యయంతో 360 మీటర్ల దూరం బీటీ రోడ్డు నిర్మాణం పనులు ప్రారంభం అయ్యాయి పనులను టీపీసీసీ ఎస్సీసెల్ ఉపాధ్యక్షులు జలపల్లి నరేందర్ దగ్గరుండి పనులను పరిశీలించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ... తెలంగాణ ప్రభుత్వం అనుకున్న పనులు సకాలంలో పూర్తి చేస్తుందని అన్నారు.

# బీసీ రిజర్వేషన్స్ సాధన కొరకు అన్నీ పార్టీలు పార్టీలకు అతీతంగా పోరాడాలి...

- తాండూరులో ఉదయం పూట బంద్ సక్సెస్
- బంద్‌లో పాల్గొన్న ఎమ్మెల్యే మనోహర్ రెడ్డి, వివిధ పార్టీల నేతలు, బీసీ సంఘాలు, ప్రజా సంఘాలు





**తాండూరు,మేజర్ న్యూస్ (అక్టోబర్ 18) :** బీసీ జేఏసీ ఆధ్వర్యంలో శనివారం నాడు జరిగిన బంద్ తాండూరు టౌన్ ఉదయం పూట ప్రశాంతంగా సక్సెస్ గా సాగింది. బీసీ సంఘాలు ఇచ్చిన బంద్ పిలుపుతో అన్నీ వ్యాపార దుకాణాలు, విద్యా సంస్థ లు దాదాపుగా మూత పడ్డాయి. ఉదయం అంబేద్కర్ చౌక్ నుండి ప్రారంభమైన బీసీ ఐక్యత బైక్ ర్యాలీ పట్టణంలోని ప్రధాన రహదారుల నుండి సాగింది. ఈ బంద్‌లో తాండూరు ఎమ్మెల్యే మనోహర్ రెడ్డి కాంగ్రెస్ పార్టీ శ్రేణులతో కలిసి సంపూర్ణ మద్దతుగా ఉండి పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.... బీసీ రిజర్వేషన్‌ల సాధన కొరకు పార్టీలకు అతీతంగా అందరు పాల్గొనాలి అని అన్నారు. ఎన్నికల వరకే రాజకీయాలు అని, జనాభా పరంగా రిజర్వేషన్‌లు 42శాతం ఇవ్వాలి అని ప్రభుత్వం ముందుకు సాగుతుంది అని అన్నారు. దేశంలోనే ఏ రాష్ట్రం చేయని విదంగా తెలంగాణలో కులగణన చేయడం జరిగింది అని ఎమ్మెల్యే బుయ్యని పేర్కొన్నారు. తాండూరులో ఉదయం నుండి మధ్యాహ్నం వరకు బంద్ బాగానే జరిగిన మధ్యాహ్నం తర్వాత మూత పడ్డ షాప్‌లు అన్నీ తెరుచుకున్నాయి. దీపావళి పండుగ రెండు రోజుల్లో ఉండడంతో వ్యాపారస్తులు షాప్‌లు తెరువక తప్పలేదు ఉదయం నుండి మధ్యాహ్నం వరకు ఆర్టీసి బస్‌లు డిపో కే పరిమితం అయ్యాయి. బస్‌లు నడువక ప్రయాణికులు లేఖ బస్ స్టేషన్ మొత్తం బోసిపోహింది. ఈ బంద్‌లో బీసీ సంఘం నేత రాజ్ కుమార్, కాంగ్రెస్ పార్టీ నేతలు దార సింగ్, డాక్టర్ సంపత్ కుమార్, రవి గౌడ్, సురేందర్ రెడ్డి, ప్రభాకర్ గౌడ్, బీ ఆర్ ఎస్ పార్టీ నేతలు శుభ ప్రద్ పటేల్, రాజు గౌడ్, నర్సిములు, బీజేపీ పార్టీ నేతలు సుదర్శన్ గౌడ్, మాజీ కౌన్సిలర్స్ సోమశేఖర్, నీరజ బాల్ రెడ్డి. తదితరులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.



# బీసీ రిజర్వేషన్ల అమలుకు కాంగ్రెస్ కట్టుబడి ఉన్నది...




మొదటిపేజీ తరువాయి...

అనంతరం డిపో వద్ద చేపట్టిన ధర్నా కార్యక్రమంలో మేడ్చల్ అసెంబ్లీ నియోజకవర్గం ఇంచార్జ్ తోటకూర వజ్రెష్ యాదవ్ ముఖ్య అతిధిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ...బీసీలకు స్థానిక సంస్థల ఎన్నికలలో అవకాశాలు కల్పించేలా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నేతృత్వంలో పీసీసీ అధ్యక్షుడు మహేష్ కుమార్ గౌడ్ అధ్వర్యంలో జీవో నెంబరు 9ను విడుదల చేసి ఎన్నికలకు సిద్ధం కాగా కేంద్ర ప్రభుత్వ నిర్లక్ష్యం కారణంగా చట్టబద్ధత కల్పించలేదని విమర్శించారు. ఈ కార్యక్రమంలో బోడుప్పల్ మున్సిపల్ కార్పొరేషన్ మాజీ మేయర్ తోటకూర అజయ్ యాదవ్, మేడ్చల్ నియోజక వర్గం బి బ్లాక్ ప్రధాన కార్యదర్శి కొత్త కిషోర్ గౌడ్, యూత్ కాంగ్రెస్ రాష్ట్ర ఉపాధ్యక్షుడు పొన్నం తరుణ్ గౌడ్, పీర్జాదిగూడ మాజీ డిప్యూటీ మేయర్ శివ కుమార్ గౌడ్, బోడుప్పల్ మున్సిపల్ కార్పొరేషన్ మాజీ కార్పొరేటర్లు బొమ్మకు కళ్యాణ్, రసాల వెంకటేష్ యాదవ్, కొత్త చందర్ గౌడ్, సింగిరెడ్డి పద్మ రెడ్డి, బింగి జంగయ్య యాదవ్,చీరాల నరసింహ, ప్రజా ప్రతినిధులు, సీనియర్ కాంగ్రెస్ పార్టీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# పురుగులు పట్టిన బియ్యం ఏలా తినాలి

మొదటిపేజీ తరువాయి...

ప్రభుత్వం పంపిణి చేసిన రేషన్ బియ్యంకు ప్రజలు వెళ్లగా పురుగులు పట్టిని, ఉల్లెడ పట్టిన బియ్యం వచ్చిందంటు గ్రామ ప్రజలు తెలియచేయడంతో మాజీ సర్పంచ్ వీరప్పతో పాటు పలువురు రేషన్ దుకాణాంకు వెళ్లి పరిశీలించాడు. పేదలకు అందచేసిన రేషన్ బియ్యంను పరిశీలించగా ఉల్లెడ, పురుగులు పట్టిన బియ్యం కనబడటంతో గ్రామ ప్రజలు వాటిని చూసి అవాకయ్యారు. ఉల్లెడ పట్టిన బియ్యం పేదలు ఏలా తింటారని మండి పడ్డారు. సన్న బియ్యం అంటు పురుగుల బియ్యం పంపిణి చేయడం న్యాయం కాదని, వెంటనే సంబందిత అధికారులు స్పందించి, పేదలకు నాణ్యమైన బియ్యంను పంపిణి చేయాలని మాజీ సర్పంచ్ వీరప్ప డిమాండ్ చేశారు. నాణ్యమైన బియ్యంను పంపిని చేయకపోతే గ్రామస్థులతో కలసి ధార్నాలు చేస్తామని హెచ్చరించాడు. గత ప్రభుత్వంలో రేషన్ దుకాణాల ద్వార దొడ్డు బియ్యం పంపిణి చేసిన నాణ్యమైన బియ్యం ప్రజలకు అందచేయడం జరిగిందన్నారు. మాజీ సర్పంచ్ వీరప్పతో పాటు గ్రామస్థులు ముస్తాఫా, లాలు, ఆంజి, ఎల్లప్ప, వెంకట్, శ్రీను సాయి, ఖయ్యూం, నాగు, నరసింహతో పాటు తదితరులు పాల్గొన్నారు.

# కుల్కచర్లలో ప్రశాంతంగా బీసీ బంద్...



బీసీ బంద్ సమాసంలో మాట్లాడుతున్న అఖిలపక్ష నాయకులు

**కుల్కచర్ల, మేజర్ న్యూస్ (అక్టోబర్ 18):**
బీసీ సంఘాల జేఏసీ పిలుపు మేరకు కుల్కచర్ల మండలంలో అఖిలపక్షం, వివిధ కుల సంఘాల ఆధ్వర్యంలో శనివారం చేపట్టిన బంద్ ప్రశాంతంగా కొనసాగింది. బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు అమలు చేసి తీరాల్సిందే అని డిమాండ్ చేస్తూ కాంగ్రెస్, బీజేపీ, బీఆర్ఎస్‌తో పాటు బీసీ సంఘాలు, అన్ని రాజకీయ పార్టీలు బంద్‌కు పిలుపునిచ్చాయి. ఎటువంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా శాంతియుతంగా ముగిసింది. బీసీ రిజర్వేషన్ల పెంపు, ప్రభుత్వ ఉద్యోగాల్లో సమాన అవకాశాలు, విద్యా రంగంలో రాయితీలు వంటి డిమాండ్లతో బీసీ సంఘాలు బంద్‌కు పిలుపునిచ్చాయి. మండల కేంద్రం సహా పరిసర గ్రామాల్లో వ్యాపార సంస్థలు, విద్యా సంస్థలు స్వచ్ఛందంగా మూసివేశాయి. రవాణా వ్యవస్థపై స్వల్ప ప్రభావం తప్ప పెద్దగా ఇబ్బంది లేకుండా ప్రజలు సహకరించారు. పోలీసు అధికారులు ముందస్తు చర్యలు తీసుకుని ప్రతి ప్రాంతంలో భద్రతా ఏర్పాట్లు చేశారు. బీసీ సంఘ నాయకులు మాట్లాడుతూ.. బంద్ విజయవంతమైందని, బీసీలకు తగిన హక్కులు అందేవరకు పోరాటం కొనసాగుతుందని తెలిపారు. బీసీ బంద్ శాంతియుతంగా, విజయవంతంగా ముగిసింది.



# బీసీలకు 42% రిజర్వేషన్లు అమలు చేయాలి...

## బీసీ ఐక్య వేదిక ఆధ్వర్యంలో బంద్ ప్రశాంతం



అందులో పాల్గొన్న వివిధ పార్టీల నాయకులు

**కోటపల్లి, మేజర్ న్యూస్ (అక్టోబర్ 18):** బీసీలకు 42 శాతం రిజర్వేషన్ కల్పించాలని బిసి జేఏసీ తలపెట్టిన తెలంగాణ రాష్ట్ర బందులో భాగంగా కోటపల్లి మండల కేంద్రంలో బిసి ఐక్యవేదిక ఆధ్వర్యంలో అన్ని పార్టీల రాజకీయ నాయకులు పాల్గొని కోటపల్లి మండల కేంద్రంల బంద్ కార్యక్రమాన్ని నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ... సమాజంలో మేము ఎంత.. మా వాటా అంత... అనే నినాదంతో బీసీలకు కలిపించిన 42 శాతం రిజర్వేషన్ అమలు చేయాలని కోరారు. కొందరు కావాలని కోర్టులలో కేసులు వేసి రిజర్వేషన్లు ఆమలు కాకుండా ఆపడం జరిగిందని అన్నారు. కావున మాకు రిజర్వేషన్లు రాకుండా ఆపే వారికి బీసీ ప్రజలందరూ గుణపాఠం చెప్తారని అన్నారు. అన్ని శాఖలలో బీసీలకు 42 శాతం రిజర్వేషన్ కల్పించాలని కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలను, డిమాండ్ చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో టిఆర్ఎస్, బిజెపి, కాంగ్రెస్, పార్టీల నాయకులు, కుల సంఘాల నాయకులు, మైనార్టీ సోదరులు, యువకులు, బీసీ ప్రజలందరూ పాల్గొని బందు విజయవంతం చేయడం జరిగింది.

# బీసీలకు 42% రిజర్వేషన్లు అమలు చేయాలి

## రాస్తారోకోతో కేంద్రానికి బీసీ జేఏసీ, సీపీఎం హెచ్చరిక



**మేడ్చల్, మేజర్ న్యూస్ (అక్టోబర్ 18):**
బీసీలకు 42 శాతం రిజర్వేషన్లను అమలు చేయాలని డిమాండ్ చేస్తూ, కేంద్ర ప్రభుత్వ తీరుకు నిరసనగా శనివారం నాడు సీపీఎం పార్టీ, బీసీ విద్యార్థి సంఘం ఆధ్వర్యంలో మేడ్చల్ మండల పరిధిలోని జాతీయ రహదారిపై రాస్తారోకో చేపట్టారు. రాష్ట్ర గవర్నర్ బీసీ రిజర్వేషన్ల బిల్లుకు ఆమోదం తెలపకపోవడం, కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వం ఆ బిల్లును అడ్డుకోవడం పట్ల కార్యకర్తలు తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా సీపీఎం పార్టీ మేడ్చల్–మల్కాజ్‌గిరి జిల్లా కార్యవర్గ సభ్యుడు అశోక్ మాట్లాడుతూ,

"రాష్ట్ర గవర్నర్ 42 శాతం బీసీ రిజర్వేషన్ బిల్లుకు ఆమోదం తెలపకపోవడం ప్రజాస్వామ్యాన్ని అవమానపరచడమే. మరోవైపు బీజేపీ ప్రభుత్వం అదే బిల్లుకు అడ్డంకులు సృష్టిస్తూ, రాష్ట్ర బంద్‌కు మద్దతు తెలపడం విడ్డూరం. బీసీలకు రిజర్వేషన్లు కల్పించడంలో ప్రధాన అవరోధం కేంద్ర బీజేపీ ప్రభుత్వమే," అని విమర్శించారు.

రాష్ట్ర కాంగ్రెస్ ప్రభుత్వం కులగణన జరిపి, అసెంబ్లీలో అన్ని రాజకీయ పార్టీల మద్దతుతో ఏకగ్రీవంగా బిల్లును ఆమోదించి, కేంద్రానికి పంపిందని చెప్పారు. అయితే కేంద్రం ఆ బిల్లును ఆమోదించకపోవడం వల్ల బీసీ సమాజం నష్టపోతుందని అన్నారు. 42 శాతం రిజర్వేషన్లు తక్షణమే అమలు చేయాలని, లేదంటే రానున్న ఎన్నికల్లో ప్రజలు బీజేపీకి తగిన గుణపాఠం చెబుతారని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో సీపీఎం పార్టీ మేడ్చల్ మండల కార్యదర్శి నరేష్, బీసీ విద్యార్థి సంఘం నాయకులు అరుణ్ యాదవ్, సీపీఎం నాయకులు డి. నర్సింగరావ్, ప్రశాంత్, కొమురయ్య, కే. నర్సింగరావ్, పూజ, ఎన్. కృష్ణ, శ్రీనివాస్, కృష్ణ, చరణ్ తదితరులు పాల్గొన్నారు.

## పాదయాత్రగా శబరిమలై బయలుదేరిన స్వాములు



మణికొండ, మేజర్ న్యూస్ (అక్టోబర్ 18)ః మణికొండ మున్సిపల్‌లోని శివాలయంలో అయ్యప్పస్వామి దేవాలయం నుండి శబరిమలై వరకు మహాపాదయాత్రను రాజేంద్ర గౌడ్ గురు స్వామి, సాయిరెడ్డి గురు స్వామి ఆద్వర్యంలో పాదయాత్రకు శనివారం శ్రీకారం చుట్టారు. ఈ సందర్భంగా ఇరుముడి పూజలో మణికొండ మున్సిపల్ మాజీ ఫ్లోర్ లీడర్ రామక్రిష్ణారెడ్డి, నార్సింగి మార్కెట్ కమిటి మాజీ వైస్ చైర్మన్ బుద్దోలు శ్రీరాములు పూజలో పాల్గొని స్వాములు పాల్గొని ఆశీర్వాదాలు తీసుకున్నారు. ఈ కార్యక్రమంలో నార్సింగి మధుసూధన్‌రెడ్డి, ఆరవింద్, నార్సింగి మార్కెట్ కమిటి డైరెక్టర్ ఏర్పుల కుమర్, నాయకులు శ్రవణ్‌కుమార్, శివానందరెడ్డి, రామిరెడ్డి, ఇందిరా, సంతోష్‌తో పాటు అయ్యప్పలు తదితరులు పాల్గొన్నారు.

# మా వాటా మాకు కావాలి



- బీసీజేఏసీ బంద్ విజయవంతం
- పార్టీల కతీతంగా సంపూర్ణ మద్దతు






కందుకూరు, మేజర్‌న్యూస్(అక్టోబర్ 18):తెలంగాణలో బీసీ జనాభ ఎంత ఉంటే అంత రిజర్వేషన్ కావాలని బీసీ సంఘాల నాయకులు డిమాండ్ చేశారు.శనివారం బీసీలకు 42 శాతం రిజర్వేషన్ చట్టబద్ధంగా కావాలని బీసీ సంక్షేమ సంఘం మండల అధ్యక్షలు బండ అంజనేయులు అధ్యక్షతన, రంగారెడ్డి జిల్లా అధ్యక్షులు ఎగ్గిడి సత్తయ్య ఆధ్వర్యంలో బీసీ జెఏసీ,అఖిలపక్ష నాయకులతో కలిసి భారీ రాలీ నిర్వహించారు. అనంతరం హైద్రాబాద్ శ్రీశైలం జాతీయ రహదారిపై రాస్తారోకో నిర్వహించారు. అనంతరం ఏర్పాటు చేసిన సమావేశంలో మండలంలోని రాజకీయ పార్టీలు, కుల సంఘాల అధ్యక్షులు పాల్గొని మాట్లాడుతూ...తెలంగాణ రాష్ట్రంలో 67 శాతం ఉన్న బీసీ జాతికి న్యాయం చేయడానికి 42 శాతం రిజర్వేషన్లపై 3 శాతం ఉన్న అగ్రకులాలు అడ్డుకుంటున్నాయని ఆరోపించారు. చట్ట విరుద్ధమైన అడ్డంకుల అధిగమించి పోరాటం కొనసాగిస్తామని ప్రతి బీసీ బిడ్డ రిజర్వేషన్లు సాధించే వరకు విశ్రమించవద్దని పిలుపునిచ్చారు.ఈ నేపథ్యంలో బీసీ జేఏసీ బంద్ విజయవంతం కాగా 42 శాతం రిజర్వేషన్ల సాధనకు రాజకీయ-సామాజిక మద్దతు ఇవ్వడంతో మరింత బలం చేకూరిందని, ఇది ఆరంభం మాత్రమే బీసీ జేఏసీ ఎటువంటి పిలుపునిచ్చిన ముందుంటామని అన్నారు.కేంద్ర ప్రభుత్వం, రాష్ట్రపతి ఆమోదం న్యాయపరమైన క్లారిటీ కోసం బిల్లు పెండింగ్‌లో ఉన్నా, రాజకీయ, సామాజిక సంఘాలు బీసీ రిజర్వేషన్ల కోసం ఘనంగా పోరాటం కొనసాగిస్తాయనే నమ్మకం ఉందన్నారు. బీసీ సంఘాలు, రాజకీయ నాయకులు 42 శాతం రిజర్వేషన్లు సాధించే వరకు డిల్లీ నుండి గల్లీ వరకు పూర్తి స్థాయి ఉద్యమం చేస్తామని ప్రకటించారు. పార్టీలు ఇచ్చే రిజర్వేషన్లు మాకు వద్దని, చట్టబద్ధమైన 42 శాతం రిజర్వేషన్లు మాకు కావాలని డిమండ్ చేశారు. తెలంగాణ రాష్ట్రంలో 135 బీసీ కుల సంఘాలు, 35 బీసీ సంఘాలు మద్దతు తెలిపి బంద్ ను విజయవంతం చేశారని, రాజ్యాగం సవరణ ద్వారానే బీసీ రిజర్వేషన్లు అంశాన్ని తేల్చాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో ఎస్సీ,ఎస్టీ కమీషన్ మాజీ సభ్యులు చిలకమర్రి నర్సింహ, రాజకీయ నాయకులు కాకి దశరథ, ఎడ్ల బాబురావు, అచ్చన పాండు, మన్నే జయేందర్,సరికొండ పాండు, మల్లేష్, రామ్‌చందర్,బుట్టి బాల్‌రాజ్, బి.శ్రీనివాస్, ఇంద్రకంటి రవిందర్ గౌడ్, అంజిరెడ్డి, అమరేందర్,జగన్, ప్రశాంత్ కుమార్, డిల్లీ శ్రీధర్, సరికొండ వెంకటేష్ గౌడ్, అంజనేయులు, జంగయ్య, సోమరాజు వెంకటేష్, యుగేందర్ గౌడ్, అక్కెపపల్లి శ్రీనివాస్, సౌడపు వెంకటేష్, మల్లేష్, రవిందర్, ఎగిరిశెట్టి నరేష్, రాజు గౌడ్,బాబు,కంద నర్సింహ, ప్రశాంత్ చారీ, కుమ్మరి రవి,శ్రీధర్,జగదీష్,బీసీ సంఘం నాయకులు పాల్గొన్నారు.

## షేక్‌పేట డివిజన్‌లో బిఆర్ఎస్ ఎన్నికల ప్రచారం









మణికొండ, మేజర్ న్యూస్ (అక్టోబర్ 18)ః జూబ్లిహిల్స్ ఉప ఎన్నికల ప్రచారంలో భాగంగా మణికొండ మున్సిపల్ బిఆర్ఎస్ అధ్యక్షులు సీతారాం దూళిపాల ఆద్వర్యంలో నాయకులతో కలిసి జూబ్లిహిల్స్ నియోజకవర్గం షేక్‌పేట డివిజన్‌లోని బూత్ నెంబర్ 29కి చెందిన అంబేద్కర్ నగర్ పరిసర ప్రాంతాలలో ఇంటింటికి తిరిగి ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఇంటింటికి తిరిగి కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజలకు చేసిన వాగ్ధానాలు నేరవేర్చని హామీల గురించి తెలియజేశారు. బిఆర్ఎస్ పార్టీని అత్యధిక మెజార్టీతో గెలిపించాలని కొరారు. ఈ కార్యక్రమంలో స్థానిక నాయకులు జిశాన్, మహమ్మద్ అలీమ్, రాములు, వసంత్, వెంకటేశ్‌లతో మణికొండ నాయకులు అందె లక్ష్మణ్‌రావు, సంగం శ్రీకాంత్, శ్రీనివాస్, వెంకటేశ్ భానుచందర్, ఆరిఫ్, సుమనళిని, బొడ్డు శ్రీధర్, తిరుపతి, అక్షిత్, విశాల్‌రెడ్డి, దేవిప్రియ, పరమేష్, అశోక్, మల్లేష్ పాల్గొన్నారు.

## నింగ్యారి కాశయ్య కుటుంబానికి మాజీ సర్పంచ్ ఆర్థిక సహాయం



కడ్తాల్, మేజర్‌న్యూస్ (అక్టోబర్ 18): కడ్తాల్ మండలం మక్తమాధారం గ్రామానికి చెందిన నింగ్యారి కాశయ్య గతకొంత కాలంగా అనారోగ్యంతో బాదపడుతూ ఇటీవలే మృతిచెందాడు. ఈమేరకు శనివారం మృతుడి నివాసంలో నిర్వహించిన కార్యక్రమానికి మక్తమాధారం మాజీ సర్పంచ్ ముదివెంటి సులోచన సాయిలు, స్థానిక నాయకులతో కలిసి హాజరై కాశయ్య చిత్రపటంకు పుష్పాంజలి ఘటించి నివాళులర్పించారు. అనంతరం బిఆర్ఎస్ అధ్యక్షులు శ్రీనివాస్‌గౌడ్‌తో కలిసి మృతుడి కుటుంబీకులను ఓదార్చి 6500 రూపాయల ఆర్థిక సహాయం, కింటాల్ బియ్యం అందజేశారు. నివాళులర్పించినవారిలో మాజీ ఉపసర్పంచ్ గణేష్ , మాజీ వార్డు సభ్యులు, నాయకులు మహేందర్, మల్లేష్ జంగయ్య సాయిలు, బొడ్డు కృష్ణయ్య సత్యనారాయణ గౌడ్, రాజు, రమేష్ తదితరులు పాల్గొన్నారు.

# బీజేపీ నాటకాలను బీసీలు గ్రహించాలి



- సీఐటీయు రాష్ట్ర నాయకులు ఎర్ర అశోక్
- నోముల బీసీ బంద్ విజయవంతం
- బంద్‌లో పాల్గొన్న బీసీ సంఘం నాయకులు

మంచాల, మేజర్‌న్యూస్(అక్టోబర్ 18): బీసీలకు 42 శాతం రిజర్వేషన్లపై కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వం నాటకాలాడుతున్నారని సీఐటీయు రాష్ట్ర నాయకులు ఎర్ర అశోక్ విమర్శించారు.శనివారం మండల పరిధిలోని నోముల గ్రామంలో నిర్వహించిన బీసీ బంద్‌కు మద్దతు తెలిపి బంద్‌లో పాల్గొన్నారు.ఈసందర్భంగా అశోక్ మాట్లాడుతూ.. ఒకవైపు కేంద్రంలో బీసీ రిజర్వేషన్ల బిల్లును ఆర్డినెన్స్‌ను అడ్డుకుంటూ ఇంకో వైపు రాష్ట్రంలో బీసీలు తలపెట్టిన బంద్‌కే బీజేపీ మద్దతు ఇవ్వడం విడ్డూరంగా ఉందన్నారు. బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు అమలు కోసం రాష్ట్ర ప్రభుత్వం కులగణన చేసిందన్నారు. బీసీలకు రిజర్వేషన్లు కల్పించే బాధ్యత కేంద్ర ప్రభుత్వంపైనే ఉందని, కాని కేంద్రం అడ్డుకునే ప్రయత్నం చేస్తుందన్నారు. బీసీలకు దక్కాల్సిన వాటాను అడ్డుకుంటున్న రాజకీయ పార్టీని బీసీ సమాజం మొత్తం గుర్తించాలన్నారు. బీసీల ఆకాంక్ష మేరకు కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికల్లో ఇచ్చిన వాగ్దానం మేరకు అసెంబ్లీలో బీసీ బిల్లును అమోదించి పార్లమెంట్‌కు పంపిదన్నారు. కానీ బిల్లు పార్లమెంట్ ఆమోదించకుండా బీసీలను మోసం చేసిందన్నారు. రాష్ట్రంలో 8 మంది బీజేపీ ఎంపీలు ఉన్న ఒక్క మాట మాట్లాకపోవడం సిగ్గుచేటన్నారు.బీసీలను మోసం చేస్తున్న బీజేపీ నాయకులు, ఎంపీలను ప్రజల్లో నిలదీయలన్నారు. కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు పల్లాటి రవీందర్, జంగయ్య,విజయానందం,పాశం వెంకటేష్ గౌడ్, భాస్కర్, రాజేష్, హరీస్, బీఆర్ఎస్ నాయకులు ప్రభాకర్,శ్రీనివాస్,సీపీఎం నాయకులు పల్లాటి రాజు,శివకుమార్, ఫయాజ్, టీడీపీ నాయకులు చింతకింది చక్రపాణి తదితరులు పాల్గొన్నారు.



## ప్రజలను తప్పుదోవ పట్టిస్తున్న బీజేపీ,కాంగ్రెస్ నాయకులు

- ఎవరిపై ఎవరు నిరసనలు, బంద్‌లు ప్రకటించారో ప్రజలకు తెలపాలి
- మాజీ మార్కెట్ కమిటీ డైరెక్టర్ దేవిలాల్ నాయక్



కందుకూరు, మేజర్‌న్యూస్( అక్టోబర్ 18):తెలంగాణలో 42 శాతం రిజర్వేషన్లు సాధించించుటకు శనివారం బీసీ జేఏసీ ఆధ్వర్యంలో అన్ని రాజకీయ పార్టీలతో బంద్ విజయవంతం చేశాయని మాజీ మార్కెట్ కమిటీ డైరెక్టర్ దేవిలాల్ నాయక్ అన్నారు .ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. రెండు జాతీయ కాంగ్రెస్, బీజేపీ పార్టీలు ప్రజలకు ఇచ్చిన హామీలను నెరవేర్చకుండా ప్రజలను తప్పుదోవ పట్టిస్తున్నాయని అన్నారు. అమాయకులైన బీసీ ప్రజలను మోసం చేస్తున్నారని పేర్కొన్నారు.బీసీ రిజర్వేషన్ చేయడానికి కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వం అసెంబ్లీలో తీర్మాణం చేసి బిల్లును పాస్ చేసి కేంద్రానికి పంపితే బీజేపీ పార్లమెంట్‌లో బీసీ బిల్లును ప్రవేశపెట్టి ఆమోదిస్తే బీసీ బిల్లు రిజర్వేషన్ అమలు అవుతుందన్నారు.బీసీ రిజర్వేషన్ ఆలస్యమైతే బీసీ జేఏసీ చేసే పోరాటాలకు బీఆర్ఎస్ పార్టీ మద్దతు ఎప్పుడు ఉంటుందని ఆయన హామీ ఇచ్చారు.

# మేమెంతో మాకు అంత కావాలి...

- బీసీలకు 42 శాతం రిజర్వేషన్ అమలయ్యేదాకా ఉద్యమం ఆగదు..
- బీసీ బంద్‌కు అన్ని పార్టీల మద్దతు




**పూడూర్,మేజర్ న్యూస్ (అక్టోబర్ 18):** బీసీలకు 42 శాతం రిజర్వేషన్‌లో అన్యాయం చేస్తే తెలంగాణ తరహా ఉద్యమిస్తామని మాజీ ఎంపీపీ మల్లేశం పేర్కొన్నారు.బీసీ సంఘం రాష్ట్ర నాయకులు రాంగోపాల్ ఆధ్వర్యంలో రాష్ట్ర శాఖ పిలుపుమేరకు శనివారం మండల పరిధిలోని మన్నెగూడ చౌరస్తాలో ధర్నా, రాస్తారోకో నిర్వహించడం జరిగింది.బీసీ బిల్లుకు మద్దతుగా మైనార్టీ ఎస్సీ నాయకులు మద్దతు తెలపడం జరిగింది.ఈ సందర్భంగా మాజీ ఎంపీపీ మల్లేశం మాట్లాడుతూ.. బీసీలంతా ఏకమై చట్టసభల్లో 42 శాతం బిల్లు అమలు చేసే వరకు కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాల పైన ఒత్తిడి తీసుకురావాలని సూచించారు.బీసీలకు విద్య, ఉద్యోగం,చట్టసభలు, వ్యాపారాలలో తీరని అన్యాయం జరుగుతుందని అన్నారు.బీసీలను ఆర్థికంగా రాజకీయంగా ఎదగనివ్వడం లేదని బీసీ సోదరులంతా ఐక్యంగా ఉండి 42 శాతం రిజర్వేషన్లు సాధించేవరకు పోరాటాన్ని కొనసాగిద్దామని తెలిపారు.చట్టసభల ద్వారానే రిజర్వేషన్లు సాధించుకోవాలని అన్నారు. అనంతరం కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు సురేందర్ మాట్లాడుతూ..... బీసీలకు న్యాయంగా రావలసిన 42 శాతం రిజర్వేషన్ వచ్చే వరకు పోరాడుదాం అన్నారు.బీసీ ఉద్యమాన్ని గ్రామాల నుంచి రాష్ట్ర స్థాయి వరకు పెద్ద ఎత్తున ఉధృతం చేయాలని బీసీలకు పిలుపునిచ్చారు.70 ఏళ్ల స్వతంత్ర భారతంలో బీసీలకు తీరని అన్యాయం జరిగిందని,బీసీలు ఓటర్లు కాదు షూటర్లు అని అన్నారు. బీసీలంతా ఏ పార్టీలో ఉన్న మన లక్ష్యాన్ని మరవదని తెలిపారు. బీసీలు లేకుంటే సమాజం అనగా ఉండదని ఆయన సూచించారు బీసీలంతా ఏకమై రాజ్యాధికారం దిశగా ప్రయాణం చేద్దామని పిలుపునిచ్చారు ఈ కార్యక్రమంలో బీసీ సంఘం నాయకులు శంకర్, శ్రీనివాస్ ,భాస్కర్, మాజీ సర్పంచులు రామస్వామి, రాములు, గోపాల్,మాజీ ఎంపిటిసిలు నర్సింలు ,విశ్వనాథం,యువజన నాయకులు ప్రవీణ్, గోవర్ధన్ ,అమర్నాథ్,యాదగిరి గౌడ్, మైనార్టీ నాయకులు వెంకటయ్య,మాజీ ఏఎంసి చైర్మన్ అజరుద్దీన్, కాంగ్రెస్ పార్టీ డిసిసి ప్రధాన కార్యదర్శి అజీమ్ పటేల్, మాజీ సర్పంచ్ కృష్ణ, మహిళా నాయకురాలు బాలమని,పూర్ణచంద్ర రాజు, తదితరులు పాల్గొని మద్దతు తెలిపారు.






## మెడికల్ కళాశాల, ఇంటిగ్రేటెడ్
# గురుకులాలను తరలించొద్దు



**కొడంగల్, మేజర్ న్యూస్ (అక్టోబరు 18):**
కొడంగల్ మండల పరిధిలోని అప్పాయిపల్లిలో మంజూరైన మెడికల్ కళాశాల, పాత కొడంగల్‌లో ఇంటిగ్రేటెడ్ గురుకులాలను ఇతర ప్రాంతాలకు తరలించొద్దని కొడంగల్ అభివృద్ధి, పరిరక్షణ ఐక్య కార్యాచరణ కమిటీ కన్వీనర్ లక్ష్మినారాయణగుప్త, జీ.సురేశ్‌కుమార్, ఎరన్‌పల్లి శ్రీనివాస్, రమేశ్‌బాబు అన్నారు. శనివారం వారు విలేకరులతో మాట్లాడుతూ ప్రభుత్వం మంజూర్ చేసిన విద్యాసంస్థలను లగచర్లకు తరలించడం సరైంది కాదన్నారు. వ్యవసాయ కళాశాలను స్వాగతిస్తున్నామని, మరిన్ని విద్యాసంస్థలను తీసుకొచ్చి కొడంగల్‌ను ఎడ్యుకేషన్ హబ్‌గా ఏర్పాటు చేయాలన్నారు. ఎన్నో ఏళ్లుగా అభివృద్ధికి నోచుకోని కొడంగల్ ప్రాంతంలో మెడికల్ కళాశాల మంజూర్ చేయడంతో ప్రజలు హర్షం వ్యక్తం చేశారన్నారు. విద్యాసంస్థల తరలింపుతో ఈ ప్రాంత ప్రజలకు అన్యాయం జరుగుతుందన్నారు. అన్నీ విధాలుగా మెడికల్ కళాశాల ఏర్పాటుకు అనువుగా ఉన్న అప్పాయిపల్లిలో కాకుండా ఇతర ప్రాంతాలకు తరలించే నిర్ణయాన్ని ప్రభుత్వం వెనక్కి తీసుకోవాలన్నారు. సమావేశంలో నందారం రాజేందర్, నవాజ్, ఎస్ఎం.గౌసన్, భీమ్‌రాజ్, రవినాయక్, పవన్, మధు, సి.శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

# ప్రతి కల్లు దుకాణం వద్ద సీసీ కెమెరా తప్పకుండా ఉండాలి

- పెద్దేముల్ ఎస్ఐ వేనుకుమార్



**పెద్దేముల్,మేజర్ న్యూస్ (ఆక్టోబర్ 18):**
పెద్దేముల్ మండలంలో ప్రభుత్వం నుండి అనుమతి పోందిన ప్రతి కల్లు దుకాణాం వద్ద సీసీ కెమెరాలు తప్పకుండా ఉండాలని పెద్దేముల్ ఎస్ఐ వేణుకుమార్ అన్నారు. శనివారం పెద్దేముల్ పోలీస్ స్టేషన్‌లో మండలంలో ఉన్న కల్లు దుకాణాల యజమానులతో జిల్లా ఎస్పీ నారాయణరెడ్డి ఆదేశాల మేరకు సమావేశం అయ్యారు. గ్రామాలల్లో సీసీ కెమెరాలు ఏర్పాటు చేయడం వల్ల కలుగు లాభాలను వారికి తెలియచేశారు. ఈ సందర్భంగా ఎస్ఐ మాట్లాడుతూ సీసీ కెమెరాలు ఏర్పాటు చేయడం వల్ల గ్రామాలల్లోని కల్లు దుకాణాల వల్ల ఏలాంటి సంఘటనలు జరిగిన, గ్రామంలో దొంగతనాలు జరిగిన వెంటనే సమాచారం తెలుసుకోవచ్చున్నారు. ఓ సీసీ కెమెరా 100 మంది పోలీసులతో సమానం అన్నారు. లైసెన్స్‌లు ఉంటేనే కల్లు విక్రయాలు చేయాలని, అట్టి దుకాణాల వద్ద తప్పకుండా సీసీ కెమెరాలు ఉండాలన్నారు.

# శామీర్ పేటలో ప్రశాంతంగా(బీసీ)బంద్

- 42 శాతం రిజర్వేషన్ల అమలుకు డిమాండ్
- పార్టీలకు అతీతంగా పాల్గొన్న నాయకులు



**శామీర్ పేట,మేజర్ న్యూస్(అక్టోబర్18):**
తెలంగాణ బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు కల్పించాలని డిమాండ్ చేస్తూ బీసీ జేఏసీ పిలుపుమేరకు శామీర్ పేట మండలంలో పార్టీలకు అతీతంగా అన్నీ పార్టీల నాయకులు రాజీవ్ రహదారిపై బైటాయించి బీసీలకు స్థానిక సంస్థల ఎన్నికలలో 42 శాతం రిజర్వేషన్లు కల్పించాలని డిమాండ్ చేశారు. ఈ సందర్భంగా శామీర్ పేట మండల వ్యాప్తంగా పలు వాణిజ్య, వ్యాపార సముదాయాలుతోపాటు, విద్యాసంస్థలను స్వచ్ఛందంగా మూసివేశారు.

ఈ సందర్భంగా అఖిలపక్ష నేతలు మాట్లాడుతూ....

.కాంగ్రెస్ ప్రభుత్వం కుల గణన చేపట్టి రాష్ట్ర అసెంబ్లీలో బిల్లు ఆమోదించి గవర్నర్‌కు పంపినా, కేంద్రంలోని బిజెపి ప్రభుత్వం అడ్డంకులు సృష్టిస్తుందని అన్నారు. జిల్లా ఆర్టిఏ మెంబర్ భీమిడి జైపాల్ రెడ్డి, అలియాబాద్ మున్సిపాలిటీ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు తుంకి రమేష్, కట్ట మైసమ్మ ఆలయ కమిటీ చైర్మన్ మహేందర్ యాదవ్, అఖిలపక్ష నాయకులు డాక్టర్ సిహెచ్ రమేష్ గౌడ్, దేశం పవన్ గౌడ్, ఐలయ్య యాదవ్, ఎన్ వై అశోక్, తప్పెట్ల రాములు గౌడ్, డిజి నరేందర్ తదితరులు పాల్గొన్నారు.

# పెండింగ్ బిల్లులను వెంటనే మంజూర్ చేయాలి

## ఎస్టీయు రాష్ట్ర ప్రధాన కార్యదర్శి జీ.సదానందంగౌడ్



నూతన అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులుగా ఎన్నికైన వేణుగోపాల్, యం.పాండు



సమావేశంలో ఎస్టీయు రాష్ట్ర ప్రధాన కార్యదర్శి సదానందంగౌడ్

**కొడంగల్, మేజర్ న్యూస్ (అక్టోబరు 18):**
ఉపాధ్యాయులు, పెన్షనర్‌ల పెండింగ్ బిల్లులను వెంటనే మంజూర్ చేయాలని ఎస్టీయు రాష్ట్ర ప్రధాన కార్యదర్శి జీ.సదానందంగౌడ్ అన్నారు. కొడంగల్ ఎంపీడీవో కార్యాలయంలో జరిగిన జిల్లా వార్షిక కౌన్సిల్ సమావేశంలో ఆయన పాల్గొని మాట్లాడారు. ప్రభుత్వం ఇచ్చిన హామీ మేరకు పెన్షనర్ జీపీఎఫ్, టీఎస్‌జీఎల్ఐసీ నిధులు, సరెండర్ లీవ్‌లు లాంటి అన్నీ రకాల పెండింగ్ బిల్లులను క్లియర్ చేయాలన్నారు. ప్రభుత్వం ఎన్నికలకు ముందు ఇచ్చిన హామీ మేరకు కాంట్రిబ్యూషన్ పెన్షన్ విధానాన్ని రద్దు చేసి పాత పెన్షన్ విధానాన్ని అమలు చేయాలన్నారు. రాష్ట్రంలో ఖాళీగా ఉన్న ఉపాధ్యాయ పోస్టులకనుగుణంగా నూతన డీఎస్సీని వెంటనే ప్రకటించి ఖాళీలను భర్తీ చేయాలని కోరారు. సమగ్ర శిక్ష అభియాన్ ఉద్యోగులకు బేసిక్ పే కల్పిస్తూ రెగ్యులరైజ్ చేయాలన్నారు. పెండింగ్‌లో ఉన్న ఐదు డీఏలను వెంటనే ప్రకటించాలన్నారు. సమావేశంలో ఎస్టీయు జిల్లా అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు వేణుగోపాల్, ఎండీ.షఫీ, మేడ్చల్ జిల్లా ప్రధాన కార్యదర్శి విఠల్, రాష్ట్ర కౌన్సిలర్‌లు పవన్‌కుమార్, శ్రీనివాసరావు, విష్ణుకుమార్, ఏఐఎస్టీఫ్ నాయకులు పరమేశ్, గణేశ్ తదితరులు పాల్గొన్నారు.

**ఎస్టీయు నూతన అధ్యక్ష, ప్రధాన కార్యదర్శుల ఎన్నిక**

ఎస్టీయు జిల్లా వార్షిక కౌన్సిల్ సమావేశంలో జిల్లా నూతన కార్యవర్గాన్ని ఎన్నుకు న్నారు. జిల్లా అధ్యక్షుడిగా వేణుగోపాల్, ప్రధాన కార్యదర్శిగా యం.పాండు, రాష్ట్ర కౌన్సిలర్‌లుగా ఎండీ.షఫీ, బసిరెడ్డి, పవన్‌కుమార్, శ్రీనివాస రావు, జిల్లా అసోసియేట్ అధ్యక్షుడిగా విష్ణుకుమార్, జిల్లా ఆర్థిక కార్యదర్శిగా దయాకర్ తదితరులను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఈ కార్యక్రమంలో ఎస్టీయు రాష్ట్ర ప్రధాన కార్యదర్శి సదానందంగౌడ్, ఎన్నికల పరిశీలకులు, మేడ్చల్ జిల్లా ప్రధాన కార్యదర్శి విఠల్ తదితరులు పాల్గొన్నారు.

# నేడు విద్యుత్ సరఫరాలో అంతరాయం...




**కుల్కచర్ల, మేజర్ న్యూస్ (అక్టోబర్ 18):** నేడు కుల్కచర్ల మండల పరిధిలోని పుట్టపహాడ్ సబ్ స్టేషన్ పరిధిలోని మరమ్మత్తుల కారణంగా ఆదివారం ఉదయం 10గంటల నుండి మధ్యాహ్నం 2గంటల వరకు విద్యుత్ సరఫరా నిలిపివేయనున్నట్లు మండల విద్యుత్ శాఖ అధికారి అహ్మద్ ఒక ప్రకటనలో పేర్కొన్నారు. ఈ మేరకు మండల పరిధిలోని పుట్టపహాడ్, అనంతసాగర్, కుసుమ సముద్రం, అంతారం, గోరిగడ్డ తండా, చెరువు ముందలి తండా తదితర గ్రామాలలో విద్యుత్ నిలిపివేయనున్నట్లు తెలిపారు. ఆయా గ్రామాల ప్రజలు సహకరించాలన్నారు.

# మంత్రి ఎమ్మెల్యేను సన్మానించిన కాంగ్రెస్ నాయకులు



ఆమనగల్లు మేజర్ న్యూస్ (అక్టోబర్ 18) రాష్ట్ర ఎక్సైజ్ , టూరిజం శాఖ మంత్రి జూపల్లి కృష్ణారావు, కల్వకుర్తి ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి ని ఆమనగల్లు లో శనివారం మార్కెట్ మాజీ వైస్ చైర్మన్ గుర్రం కేశవులు, నాయకులు సన్మానించారు. బీసీ రిజర్వేషన్ల బంద్ లో పాల్గొనేందుకు విచ్చేసిన వారికి ఘన స్వాగతం పలికి సన్మానించారు. కార్యక్రమంలో నాయకులు జగన్, విజయ్, ఖాదర్, ప్రసాద్, బాబా, ఫరీద్, నరసింహ, కుమార్ తదితరులు పాల్గొన్నారు.

# మాడ్గుల మండలంలో బిసి జెఏసి బంద్ విజయవంతం







మాడ్గుల, మేజర్‌న్యూస్ (అక్టోబర్ 18): బీసిలకు 42శాతం రిజర్వేషన్ల అమలుకు రాష్ట్ర ప్రభుత్వం తెచ్చిన జీఓ9పై హైకోర్టు స్టే విధించడాన్ని నిరసిస్తూ బీసి సంఘాల జాయింట్ యాక్షన్ కమిటి పిలుపుమేరకు శనివారం మాడ్గుల మండల తెలంగాణ బంద్ విజయవంతమైంది. ఈ సందర్భంగా బిసి సంఘాల బంద్‌కు అన్ని రాజకీయపార్టీలు మద్ధతు పలుకడంతో మండల కేంద్రంతో పాటు ఇర్విన్, మండలంలోని వివిధ గ్రామాలలోని ప్రభుత్వ ప్రైవేట్ పాఠశాలలు, వర్తక వాణిజ్యకేంద్రాలు స్వచ్ఛందంగా మూసివుంచగా మండల కేంద్రంలోని పలు ప్రభుత్వ కార్యాలయాలను బీసి సంఘాల జెఏసి నాయకులు మూసివేయించారు. మండల కేంద్రంలో నిర్వహించిన బంద్‌లో బీసి జెఏసి నాయకులతో పాటు బిఆర్ఎస్ మాడ్గుల అధ్యక్షులు ఏమిరెడ్డి జైపాల్‌రెడ్డి, మాజీ ఎంపిపి జర్పుల జైపాల్‌నాయక్, మాజీ జడ్‌పిటిసి పగడాల రవితేజ, మాడ్గుల మాజీ సర్పంచ్ అంబల్ల జంగయ్యగౌడ్, సింగిల్‌విండో చైర్మన్ తిరుమల్‌రెడ్డి, ఆర్కపల్లి సింగిల్‌విండో డైరెక్టర్ కల్లు రాజవర్ధన్‌రెడ్డి, చంద్రాయన్‌పల్లి మాజీ సర్పంచ్ యాదిరెడ్డి, మాజీ ఎంపిటిసిలు గౌని లాలయ్యగౌడ్, నిరంజన్‌జీ, గ్యార వెంకటయ్య, బిఆర్ఎస్ సీనియర్ నాయకులు కృష్ణారెడ్డి, కుమార్, అనిల్‌జీ, బక్కయ్య, బిఆర్ఎస్ యువజన విభాగం మండల ప్రధాన కార్యదర్శి పబ్బ శ్రీనివాస్‌గౌడ్ తదితరులు పాల్గొన్నారు. అదే విధంగా ఇర్విన్‌లో ప్రభుత్వ పాఠశాలలు, బ్యాంకు, వర్తక, వాణిజ్యకేంద్రాలను మాజీ జడ్‌పిటిసి పగడాల రవితేజ, ఇర్విన్ మాజీ సర్పంచ్ రాజమోని పుష్పలతజంగయ్యయాదవ్, మాజీ వార్డుసభ్యులు కొప్పుల శివరాజ్‌గౌడ్, ఈసం తుప్పలయ్యగౌడ్, కాంగ్రెస్ నాయకులు శ్రీకాంత్‌రెడ్డి, బిఆర్ఎస్ నాయకులు కొప్పుల వెంకటయ్యగౌడ్, పబ్బ యాదయ్యగౌడ్, బిజెపి నాయకులు దామర్ల అశోక్‌ప్రజాపతి, మాదాసు వెంకటయ్యగౌడ్ తదితరులు జెఏసి నాయకులతో కలిసి మూసివేయించారు. బంద్‌ను పురస్కరించుకొని మాడ్గుల మీదుగా ఆమనగల్లు, మాల్, ఇబ్రహీంపట్నం, హైద్రాబాద్ వంటి ప్రాంతాలకు ఆర్టీసి బస్సులు నడువలేదు. అదేవిధంగా బంద్ సందర్భంగా ఎలాంటి అవాంఛనీయ ఘటనలు చోటుచేసుకోకుండ పోలీసులు పకడ్బందీ చర్యలు చేపట్టారు.

# బీసీ రిజర్వేషన్ల పేరుతో కాంగ్రెస్ డ్రామా ఆడుతుంది

- బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు సాధించే వరకు వెనకడుగు వేసేదేలేదు
- బీసి జెఏసి బంద్‌లో బిజెపి జిల్లా ప్రధాన కార్యదర్శి దేపల్లి అశోక్ గౌడ్.



నందిగామ, మేజర్‌న్యూస్ (అక్టోబర్ 18): కామారెడ్డి బీసీ డిక్లరేషన్‌ను కాంగ్రెస్ ప్రభుత్వం పూర్తిస్థాయిలో అమలు చేయాలని బీజెపి రంగారెడ్డి జిల్లా ప్రధాన కార్యదర్శి దేపల్లి అశోక్‌గౌడ్ అన్నారు. బీసిలకు 42శాతం రిజర్వేషన్ల పుంపులో చట్టబద్ధత లేకుండా బిల్లును తయారు చేసి కాంగ్రెస్ ప్రభుత్వం బీసిల జీవితాలతో చలగాటమాడుతున్నట్లు మండిపడ్డారు. ఈ మేరకు బీసీలకు 42శాతం రిజర్వేషన్లపై హైకోర్టు స్టే విధించడం పట్ల బీసి జెఏసి పిలుపుమేరకు శనివారం బిజెపి మండల అధ్యక్షులు వడ్ల అరవింద్ చారి, ఓబీసీ మండల అధ్యక్షులు ప్రభాకరాచారిల ఆధ్వర్యంలో నందిగామ మండల కేంద్రంలో బిజెపి నాయకులు బంద్‌లో పాల్గొన్నారు. ఈ సందర్భంగా మండల కేంద్రంలో ఆధ్వర్యంలో నిర్వహించిన బీసీ బంద్‌కు మద్దతుగా బీజేపీ నాయకులు పూర్తి స్థాయిలో మద్దతు ప్రకటించి శాంతియుత మార్గంలో నిరసన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా జిల్లా ప్రధానకార్యదర్శి దేపల్లి అశోక్ గౌడ్, మండల అధ్యక్షులు వడ్ల అరవింద్ చారిలు మాట్లాడుతూ ఎన్నికల ముందు కామారెడ్డి బీసీ డిక్లరేషన్ హామీ ఇచ్చి బీసీల ఓట్లు దండుకొని అధికారం చేపట్టాక కాంగ్రెస్ ప్రభుత్వం చట్టబద్ధత లేకుండా జీవో జారీ చేసి బీసీ సమాజాన్ని నవ్వుల పాలు చేసినట్లు విమర్శించారు. కాంగ్రెస్ ప్రభుత్వానికి బీసీల పట్ల నిజమైన ప్రేమ ఉంటే వెంటనే కామారెడ్డి బీసీ డిక్లరేషన్ అమలు చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో మాజీ మండల అధ్యక్షులు చెన్నయ్య, ప్రధాన కార్యదర్శులు ఎంకిరాల నర్సింహ గౌడ్, హేమంత్ నాయక్, ఉమ్మడి మండల ఛతీడర్ఘు మాజీ అధ్యక్షులు సి అశోక్, ప్రవీణ్, భానుప్రసాద్, రాజశేఖర్, సత్యం, అన్నారం శ్రీనివాస్, రవికుమార్, సంజీవ రాజు తదితరులు పాల్గొన్నారు.

# వ్యాధులను గుర్తించి ప్రజల్లో అవగాహనకై ఐక్యతా ఫౌండేషన్ హెల్త్ క్యాంప్

- నేడు చల్లంపల్లిలో ఐక్యతా ఫౌండేషన్, మెడివన్ హబ్ సంయుక్త ఆధ్వర్యంలో ఉచిత హెల్త్‌క్యాంపు
- ప్రజలంతా తరలివచ్చి ఉచిత హెల్త్ క్యాంపును సద్వినియోగం చేసుకోవాలి
- వివరాలు వెల్లడించిన ఫౌండేషన్ చైర్మన్, టాస్క్ సిఓఓ, కాంగ్రెస్ రాష్ట్ర నేత సుంకిరెడ్డి

కడ్తాల్, మేజర్‌న్యూస్ (అక్టోబర్ 18): వ్యాధులను గుర్తించి ప్రజల్లో అవగాహన, ముందస్తు జాగ్రత్తలు పెంచేందుకు ఐక్యతా ఫౌండేషన్ ఆధ్వర్యంలో మెడివన్ హబ్ సహకారంతో కల్వకుర్తి నియోజకవర్గ వ్యాప్తంగా అన్ని మండలాల్లో ఉచిత హెల్త్ క్యాంపులు నిర్వహిస్తున్నట్లు ఐక్యతా ఫౌండేషన్ చైర్మన్, టాస్క్ సిఓఓ, కాంగ్రెస్ రాష్ట్ర నేత సుంకిరెడ్డి రాఘువేందర్‌రెడ్డి తెలిపారు. ఇప్పటివరకు నియోజకవర్గంలోని వివిధ మండలాల్లో 4 హెల్త్ క్యాంపులు నిర్వహించగా ఆదివారం కడ్తాల్ మండలం చల్లంపల్లి గ్రామంలో ఐక్యతా ఫౌండేషన్ ఆధ్వర్యంలో 5వ హెల్త్ క్యాంపు నిర్వహించనున్నట్లు ఆయన వివరించారు. ఈ సందర్భంగా ఫౌండేషన్ చైర్మన్ మేజర్‌న్యూస్‌తో మాట్లాడుతూ ఈ శిబిరంలో నిపుణులైన వైద్యులచే రక్త, కిడ్నీ, గుండె, మూత్రపిండాలు, ఊపిరితిత్తుల వంటి మానవ ప్రధాన అవయవాలకు సంబంధించి ఉచితంగా పరీక్షలు నిర్వహించి సూచనలు అందించడం జరుగుతుందని తెలిపారు. అంతేగాకుండ ఈ శిబిరంలో పరీక్షలు చేసుకున్నవారికి అదేరోజు ఆరోగ్య స్థితికి సంబంధించిన రిపోర్ట్ అందించబడుతుందని సుంకిరెడ్డి పేర్కొన్నారు. ఉచిత మొబైల్ హెల్త్ క్యాంపును కడ్తాల్ మండలం చల్లంపల్లి, సమీప గ్రామాల ప్రజలంతా సద్వినియోగం చేసుకోవాలని ఫౌండేషన్ చైర్మన్ సుంకిరెడ్డి కోరారు.



# సమతుల ఆహారంతోనే చిన్నారుల ఆరోగ్య ఎదుగుదల

- మేకగూడ అంగన్‌వాడీ కేంద్రంలో మైక్రొసాఫ్ట్, యునైటెడ్ వే, విడిసిల సహకారంతో పోశకాహారంపై అవగాహన
- పోశకాహార ప్రాముఖ్యతను వివరించి చిన్నారుల ఎదుగుదల పరీక్షలు నిర్వహించిన డాక్టర్ శ్రీదేవి



నందిగామ, మేజర్‌న్యూస్ (అక్టోబర్ 18): సమతుల ఆహారంతోనే చిన్నారుల ఆరోగ్య ఎదుగుదల సాధ్యడుతుందని మైక్రోసాఫ్ట్ సంస్థ ప్రతినిధి డాక్టర్ శ్రీదేవి అన్నారు. పిల్లల మొదటి 6 సంవత్సరాలు చాలకీలకమైనవని, వారికి సరైన పోశకాహారం లేకపోతే మానసిక, శారీరక ఎదుగుదలలో అనేక ఇబ్బందులు పరిణమిస్తాయని ఆమె పేర్కొన్నారు. ఈమేరకు నందిగామ మండలం మేకగూడ అంగన్‌వాడీ కేంద్రంలో శనివారం అప్పుడే పుట్టిన శిశువు నుండి 6యేండ్ల లోపు చిన్నారులకు పోశకాహార ప్రాముఖ్యతపై అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమానికి మైక్రొసాఫ్ట్, యునైటెడ్ వే, విడిసిలకు చెందిన ప్రతినిధులతో పాటు స్థానిక చిన్నారుల తల్లులు, గర్భిణీలు హాజరయ్యారు. ఈ సందర్భంగా అంగన్వాడీ చిన్నారులకు పోషకాహారంపై అవగాహన కల్పించడంతో పాటు, 3నుండి 6 సంవత్సరాల పిల్లల మానసిక ఎదుగుదలకు సంబంధించిన పరీక్షలు నిర్వహించారు. ఈ సందర్భంగా పిల్లల పోషకాహారం పట్ల తల్లిదండ్రులు పాటించాల్సిన జాగ్రత్తలను వారు వివరించారు. ఈ కార్యక్రమంలో యునైటెడ్ వే హైదరాబాద్ మేనేజర్ మహేశ్వరి, సీనియర్ అసోసియేట్ లక్ష్మీనారాయణ, అసోసియేట్ రవితేజ, హేమంత్, సద్దాం, శ్రీనివాస్, పవన్, విడిసి నుండి రాజు ముదిరాజ్‌లతో పాటు అంగన్వాడీ టీచర్ సుజాత, చిన్నారులు, వారి తల్లులు పాల్గొన్నారు.

# ప్రతి ఒక్కరు ఆధ్యాత్మిక చింతనను అలవర్చుకోవాలి



కొందుర్గు, మేజర్‌న్యూస్(అక్టోబర్ 18): ప్రతి ఒక్కరు ఆధ్యాత్మిక చింతనను అలవర్చుకోవాలని బిజేపి మండలాధ్యక్షుడు సి లక్ష్మీకాంతరెడ్డి కోరారు. శనివారం మండల కేంద్రంలోని గాడిబావి భజన బృందానికి బిజేపి జిల్లా కార్యవర్గ సభ్యులు బోయ శంకర్ భజనకిట్టు, మైక్‌సెట్‌ను అందజేశారు. ఈ సందర్భంగా లక్ష్మీకాంతరెడ్డి మాట్లాడుతూ భజన అనేది భారతీయ సంస్కృతిలో ఆధ్యాత్మికతను, సామాజిక ఐకమత్యాన్ని పెంపొందించే అంశమని అన్నారు. ఆధ్మాత్మికతను పెంచే భజన బృందాలకు సరియైన పరికరాలు లేక పోవడంతో ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని, ఈ విషయం గురించి శంకర్‌కు తెలుపడంతో వెంటనే స్పందించి భజన కిట్టు, మైక్‌సెట్ ఇప్పించారని, ఈ సందర్భంగా శంకర్‌ను అభినందించారు. భజన బృందం సభ్యులు శంకర్‌కు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. కార్యక్రమంలో జిజేపి సీనియర్ నాయకులు కందుకంల లక్ష్మయ్య గౌడ్, బోయ అశోక్, ఎం యాదగిరి, జిబి శేఖర్, కటికెం అంజయ్య, బోయ బావయ్య, కార్తీక్, కృష్ణయ్య, సురేష్, మల్లయ్య తదితరులు పాల్గొన్నారు.



జల్ పల్లి, మేజర్ న్యూస్ (అక్టోబర్ 18):దీపావళి పండుగకు ముందు నిర్వహించే దంతరాస్ వేడుకలను చిన్నారులతో జరుపుకోవడం ఆనం దకరమని సామాజిక సంఘ కర్త ఘనటే రాజు అన్నారు. దంతరాస్ వేడుకలను పురస్కరించుకొని జల్ పల్లి మున్సిపాలిటీ శ్రీరామ కాలనీ అంగన్వాడి కేంద్రంలో చిన్నారులకు స్వీట్స్ పంచి వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా చిన్నారులందరికీ రాజు దీపావళి శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో అంగన్వాడీ టీచర్లు సరస్వతి, వి శ్యామల తదితరులు పాల్గొన్నారు.

# బీసీ బంద్ విజయవంతం...



- బంద్‌లో పాల్గొన్న అన్ని వర్గాల బీసీలు..
- బీసీ బంద్ సంఘీభావం తెలిపిన ఎస్సీ,ఎస్టీ, మైనారిటీ సంఘాలు..
- బంద్‌లో పాల్గొన్న ఆయా పార్టీల బీసీ, ఎస్సీ, ఎస్టి, మైనార్టీ నాయకులు..

**వికారాబాద్, మేజర్ న్యూస్ (అక్టోబర్ 18):** రాష్ట్ర బీసీ సంఘాల జేఏసీ పిలుపు మేరకు శనివారం వికారాబాద్ జిల్లా కేంద్రంతో పాటు జిల్లా వ్యాప్తంగా తాండూర్, కొడంగల్, పరిగి నియోజకవర్గాలతో పాటు మండల కేంద్రాలలో బీసీ బంద్ సంపూర్ణంగా విజయవంతం అయింది. ఈ నేపథ్యంలో వికారాబాద్ బంద్ కార్యక్రమానికి గత వారం రోజుల నుండి నాయకత్వం వహించిన మాజీ గ్రంథాలయ చైర్మన్ గుడిసె లక్ష్మణ్, వికారాబాద్ జిల్లా బీసీ సంక్షేమ సంఘం అధ్యక్షులు కే.యాదగిరి యాదవ్ చొరవ తీసుకొని అన్ని పార్టీల నాయకులతోపాటు అన్ని వర్గాల, సంఘాల వ్యక్తులతో మాట్లాడుతూ సమన్వయం చేసుకుంటూ బంద్ కార్యక్రమాన్ని ఎలాంటి ఆటంకం లేకుండా సంపూర్ణంగా శాంతి యుతంగా దిగ్విజయం చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.... 42% బీసీ రిజర్వేషన్ వచ్చే వరకు, విధివిధానాలు లేని, యుద్ధ ప్రాతిపదికన తీసుకువచ్చిన, బీసీ కులాలకు అన్యాయం చేస్తున్న ఈడబ్ల్యూఎస్ రద్దు అయ్యే వరకు ఈ ఉద్యమాన్ని ఆపేదే లేదని వారు పేర్కొన్నారు. అన్ని పార్టీలు బీసీ బందులో పాల్గొన్నాయి అని అందరంటున్నారు ఎవరికి వ్యతిరేకంగా ఈ ధర్నా చేసినట్లు ఎందు కోసం చేసినట్లు అని పలువురు సర్వత్ర వ్యాఖ్యానాలు చేస్తున్నారు. అన్ని పార్టీలలో అన్ని వ్యవస్థలలో బీసీ కులాలకు చెందిన వ్యక్తులు ఉన్నారు వారందరూ తమకు తమ జాతికి అన్యాయం జరుగుతుందని తాము ఏ పార్టీలో ఉన్నా తమ జాతికే అన్యాయం జరిగితే పార్టీలు, పార్టీల ఎజెండాలను పక్కనపెట్టి కేవలం బీసీ కులాల ఎజెండాను మాత్రమే ప్రధాన అంశంగా తీసుకొని ముందుకు సాగుతామని అందుకోసమే బీసీ కులాల ఐక్య వేదికను ఏర్పాటు చేసుకొని ఈ ఉద్యమానికి శ్రీకారం చుట్టామని వారు పేర్కొన్నారు. బీసీలకు న్యాయం చేయాల్సింది. రాష్ట్ర, కేంద్ర ప్రభుత్వాలతో పాటు రాష్ట్ర దేశ అత్యున్నత న్యాయస్థానాలపై కూడా ఉన్నదని వారికి మా గోడు చేరేవరకు ఈ ఉద్యమాన్ని కొనసాగించాలని భావిస్తున్నట్లు పేర్కొన్నారు. మేము ఎవరికీ వ్యతిరేకం కాదు. కేవలం మాకు జరుగుతున్న అన్యాయం గురించి భారత రాజ్యాంగం కల్పించిన హక్కుల ద్వారా మా బీసీ కులాలకు అన్యాయం జరుగుతుందని భావించి ఈ రోజు రాష్ట్ర వ్యాప్తంగా రోడ్డెక్కి గొంతెత్తేమని పేర్కొన్నారు. రాజకీయాల కోసం ఈ బంద్ చేయడం లేదు బీసీ జాతి భవితవ్యం కోసం, ఆర్థిక, రాజకీయ, సాంఘిక, విద్య,వైద్య, సామాజికంగా, న్యాయపరంగా మేమెంతో మాకంత అనే ప్రాతిపదికన రిజర్వేషన్లను కల్పించి తమకు న్యాయం చేయాలని ఈ సందర్భంగా వారు కోరారు. దాదాపు బిసి కులాలు 119 వరకు ఉన్నాయని, ఇందులో కొన్ని కులాల వరకే అన్ని రంగాలలో అరకొర ఆదరణ లభిస్తుందని, అయితే అన్ని కులాలలో ఏబిసి వర్గీకరణ చేసి అందరికీ రిజర్వేషన్లు అందే విధంగా చూడాల్సిన బాధ్యత ప్రభుత్వాలపై ఉన్నదని వారు పేర్కొన్నారు. గత డెబ్బై సంవత్సరాలుగా తమ బతుకులలో ఎలాంటి మార్పులు లేవని వారు ఆవేదన వ్యక్తం. ఈ కార్యక్రమానికి విచ్చేసి బంద్‌కు సహకరించిన వ్యాపారస్తులు, విద్యాసంస్థలు బీసీ సంఘాల నాయకులు బీసీలు అధిక సంఖ్యలో పాల్గొని బందును విజయవంతం చేసినందుకు ధన్యవాదాలు కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో జడ్పీ వైస్ చైర్మన్ విజయ్ కుమార్, బిజెపి పార్టీ నాయకులు శివరాజు, వడ్ల నందు, కాంగ్రెస్ పార్టీ నుండి అవుటి రాజశేఖర్, అడ్వకేట్ లక్ష్మణ్ ముదిరాజ్, బిఆర్ఎస్ పార్టీ నుండి పట్టణ అధ్యక్షుడు గోపాల్, పిఎసిఎస్ వైస్ చైర్మన్ పాండు ముదిరాజ్, ఎమ్మార్పీఎస్ నుంచి జిల్లా అధ్యక్షులు ఆనంద్, సిపిఐ గోపాల్ రెడ్డి, సిపిఎం నాయకులు మహిపాల్, బీసీ సంఘాల నాయకులు, ముదిరాజ్ సంఘం నాయకులు లక్ష్మణ్, కురుమ సంఘం గోపాల్, కృష్ణ ఎక్స్ కౌన్సిలర్, బోండాల శ్రీను, మాజీ సర్పంచ్ కొంపల్లి శ్రీనివాస్, అంజయ్య, ఎంపిటిసి అంజయ్య, మాజీ సర్పంచ్ వెంకట దాసు, బీసీ సంఘాల నాయకులు అధిక సంఖ్యలో పాల్గొని బంద్ ను విజయవంతం చేయడం జరిగింది.



## ఏకాగ్రతతో సాధన చేస్తేనే విజయాలు సాధ్యం

- గుగులోత్ గోవింద్ నాయక్
- స్థానిక కరాటే శిక్షణార్థుల జాతీయ స్థాయి విజయం మేడ్చల్ పోచారం ప్రాంతానికి గర్వకారణం

**ఘట్‌కేసర్ రూరల్, మేజర్ న్యూస్ (అక్టోబర్ 18) :** విద్యార్థులు ఏకాగ్రతతో నిత్య సాధన చేస్తేనే విజయాలు సొంతమవుతాయని జపాన్ కరాటే అసోసియేషన్ తెలంగాణ బోర్డు ఆఫ్ డైరెక్టర్ గుగులోత్ గోవింద్ నాయక్ అన్నారు. శనివారం పోచారం మున్సిపాలిటీ పరిధిలోని అన్నోజిగూడలో ఆయన మాట్లాడుతూ.. స్థానికంగా కరాటే శిక్షణ పొందిన గుగులోత్ నరసింహ, ఎన్.సుజనా ప్రియా, ఆకాశ్ కుమార్ లు జపాన్ కరాటే అసోసియేషన్ ఆధ్వర్యంలో గోవాలోని ఇండోర్ స్టేడియంలో నిర్వహించిన 17వ జెకేఏ ఇండియా నేషనల్ మాన్సూన్ ట్రైనింగ్ క్యాంప్‌లో బ్లాక్ బెల్ట్ విభాగంలో ప్రతిభ కనబరిచారని తెలిపారు. వీరికి జపాన్ వరల్డ్ చీఫ్ ఇన్‌స్ట్రక్టర్ ఓయిషి షుసేకి షిహాన్ చేతుల మీదుగా బ్లాక్ బెల్ట్ డిప్లొమా సర్టిఫికేట్లు అందించబడినట్లు గోవింద్ నాయక్ వివరించారు. పిల్లల ఆత్మరక్షణ కోసం ప్రతి తల్లిదండ్రులు కరాటే వంటి శిక్షణను ప్రోత్సహించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో జపాన్ మాస్టర్ ఒగురా షిహాన్, ఇండియన్ చీఫ్ ఇన్‌స్ట్రక్టర్ షిహాన్ ఆనంద్ రత్న, తెలంగాణ చీఫ్ ఇన్‌స్ట్రక్టర్ రాపోలు సుదర్శన్, దయానంద్ కుమార్ తదితరులు పాల్గొన్నారు. మేడ్చల్ జిల్లా పోచారం మున్సిపాలిటీకి చెందిన ముగ్గురు విద్యార్థులు జాతీయ స్థాయిలో బహుమతులు పొందడం గర్వకారణమని ఆయన అభిప్రాయపడ్డారు. విద్యార్థులు భవిష్యత్తులో మరింత ఉన్నత స్థాయిలో రాణించేందుకు పూర్తి సహకారం అందిస్తామని గుగులోత్ గోవింద్ నాయక్ హామీ ఇచ్చారు.






## బీసీలకు 42 శాతం రిజర్వేషన్ కల్పించాలి...



**దౌల్తాబాద్, మేజర్ న్యూస్(అక్టోబర్ 18):** మండల కేంద్రంలో అంబేద్కర్ విగ్రహం దగ్గర బీసీలకు 42% రిజర్వేషన్ కల్పించాలని అన్ని పార్టీల రాజకీయ నాయకులు ధర్నాలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.... రాష్ట్రంలో బీసీలు 50 శాతం పైగా ఉన్న బీసీలకు 42% రిజర్వేషన్ కల్పించాలని అన్నారు. అంబేద్కర్ రాసిన రాజ్యాంగబద్ధంగా పోరాడుతామని తెలిపారు. తెలంగాణ ఏ విధంగ సాధించుకున్నామో ఆ విధంగా బీసీలంతా ఏకమై బిసి లకు 42 శాతం రిజర్వేషన్ వచ్చేవరకు పోరాడుదామని అన్నారు. బిసిల హక్కుల సాధన కోసం ఎంత దూరమైనా వెళ్తామని స్పష్టం చేశారు. ఈ కార్యక్రమం లో కోట్ల హన్మంతు ముదిరాజ్, మాజీ జడ్పీటీసీ పకిరప్ప,మాజీ సర్పంచ్ నర్సప్ప,మాజీ సర్పంచ్ శిరీష రమేష్,మాజీ సర్పంచ్ మధు ముదిరాజ్,సతీష్ ముదిరాజ్, పులిందర్ ముదిరాజ్, ఆశప్ప ముదిరాజ్,జంగం వీరన్న,మల్కాప్ప,కుంద్రు నర్సింలు, నరేందర్,నాగేష్,జగతి, అశోక్,వీరేందర్,కృష్ణ ముదిరాజ్,రొయ్యల బాల్ రాజ్,కోలుముల రాజు,మూతుల రాజు, వివిధ గ్రామలా బిసి నాయకులు, తదితరులు పాల్గొన్నారు.

## యాలాల కేంద్రంలో బీసీ బంద్ సంపూర్ణం...



**యాలాల, మేజర్ న్యూస్ (అక్టోబర్ 18) :** తెలంగాణ రాష్ట్రంలో బీసీలకు 42 శాతం బీసీ రిజర్వేషన్ కోసం తలపెట్టిన బీసీల రాష్ట్ర బంద్ యాలాల మండలంలో శనివారం సంపూర్ణమైంది. ఈ సందర్భంగా బీసీ సంఘాల నాయకులు మాట్లాడుతూ..ప్రభుత్వం కార్యాలయలు పాఠశాలలో మహిళా సమైక్య సంపూర్ణంగా బంద్ చేయించారు. బీసీలకు 42 శాతం రిజర్వేషన్లను కేటాయిస్తూ జారీ చేసిన జీఓ నంబర్ 9ని సుప్రీంకోర్టు, హైకోర్టు కొట్టివేయడం ప్రజా వ్యతిరేకమని,అభివృద్ధి వెనుకబడిన వర్గాలను ఇంకా వెనక్కి నెట్టేసేదిగా ఉన్న ఈ తీర్పులను తీవ్రంగా నిరసిస్తున్నట్లు తెలిపారు. 42 శాతం బీసీలకు రిజర్వేషన్ కల్పించేంత వరకు పోరాటాలు చేస్తూనే ఉంటామన్నారు. బీసీ రిజర్వేషన్ కోసం పార్టీలకతీతంగా ప్రతి ఒక్కరూ పాల్గొని విజయవంతం చేసినందుకు ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో నాగారం పాండు, ఆకుల శివకుమార్,అన్నారం రాజు, జంగం యాదగిరి,అశోక్,వెంకటేష్ ,రమేష్ ,ప్రవీణ్, మల్లేష్, తదితరులు పాల్గొన్నారు.

## మోమిన్ పేటలో బీసీ బంద్‌లో పాల్గొన్న వివిధ పార్టీల నాయకులు....



**మోమిన్ పేట్, మేజర్ న్యూస్ (అక్టోబర్ 18):** మోమిన్ పేట్ మండల కేంద్రంలో కొత్త బస్టాండ్ లో అన్ని రాజకీయ పార్టీల ఆధ్వర్యంలో బంద్ నిర్వహించడం జరిగింది. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు బీసీలకు చట్టసభలలో మరియు విద్యా ఉద్యోగాలలో 42% చట్ట బద్ధమైన రిజర్వేషన్లు కల్పించిన తర్వాతనే ఎన్నికల నిర్వహించాలని మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు మన్నే శంకర్ యాదవ్ డిమాండ్ చేశారు. ఈ ధర్నా కార్యక్రమంలో మర్పల్లి మార్కెట్ కమిటీ చైర్మన్ మహేందర్ రెడ్డి, మానయ్య, సిరాజుద్దీన్, సుభాష్ గౌడ్, అప్సర్, మాజీ ఎంపిటిసి మల్లేశం యాదవ్ మహేందర్ చారి,మహంతు స్వామి,సత్యనారాయణ గౌడ్, సోమారపు రవి, ఎ రాజ్, రాజు, ఎజాజ్ పటేల్,నర్సింలు, చంద్రయ్య, గిరి సింగ్,ఆయా గ్రామాల నాయకులు, కార్యకర్తలు అభిమానులు, తదితరులు పాల్గొన్నారు.

# హత్య చేసి పరారిలో ఉన్న నిందితుడు ఎట్టకేలకు అరెస్ట్,రిమాండ్...

- రెండేళ్ల తర్వాత దొరికిన నిందితుడు
- వివరాలు వెల్లడించిన తాండూరు

**డీఎస్పీ బాలకృష్ణ రెడ్డి,రూరల్ సీఐ నగేష్**



నిందితున్ని వివరాలు వెల్లడిస్తున్న డీఎస్పీ, సీఐలు...

తాండూరు / పెద్దేముల్ మేజర్ న్యూస్(అక్టోబర్ 18): తాండూరు పోలీస్ సబ్ డివిజన్ పరిధిలోని పెద్దేముల్ మండలం మాన్సన్ పల్లి గ్రామానికి చెందిన రవి అనే వ్యక్తిని హత్య చేసిన కేసులో నిందితునిగా ఉన్న బాలాజీ అనే వ్యక్తిని పోలీసులు ఎట్టకేలకు అరెస్టు చేసి రిమాండుకు తరలించారు. ఇందుకు సంబంధించిన వివరాలను తాండూరు డీఎస్పీ కార్యాలయంలో శనివారం నాడు డీఎస్పీ బాలకృష్ణ రెడ్డి తాండూరు రూరల్ సీఐ నగేష్ తో కలిసి మీడియా సమావేశం నిర్వహించి వివరాలు వెల్లడించారు.గతంలో అంటే 2003 ఆగస్టు 12 వ తేదీన మాన్సన్ పల్లి గ్రామానికి చెందిన రవి దగ్గర బాలాజీ రెండు వేల రూపాయలు అప్పుగా తీసుకు న్నాడు, తిరిగి అప్పు ఇవ్వమని కోరగా ఇద్దరి మధ్య లో పెద్ద గొడవ జరిగింది.బాలాజీ అనే వ్యక్తి కత్తితో రవిని పొడిచినట్లు రవి సోదరుడైన గోపాల్ అప్ప ట్లో పోలీసులకు ఫిర్యాదు చేశాడు.అప్పటి తాండూ రు డీఎస్పీ శేఖర్ గౌడ్ ఫిర్యాదును స్వీకరించి దర్యా ప్తు చేపట్టారు.నిందితుడైన బాలాజీ తన సొంత గ్రామమైన నిజామాబాద్ జిల్లా మదునూరు గ్రామా నికి వెళ్లిపోయారు.నిందితుడిని పట్టుకోవడానికి పోలీసుల టీమ్ వెళ్లిన కూడా చిక్కలేదు, నిందిత డు ఎలాంటి ఫోను వాడకపో వడం వారి కుటుం బానికి దూరంగా ఉండడంతో దొరకలేక పోయా డు.పోలీసుల పరిశోధనలో భాగంగా గట్టి నిఘా పెట్టి బాలాజీ కదలికలు ఎప్పటికప్పుడు తెలుసుకో వడం,వారి కుటుంబ సభ్యుల కదలికలపై కూడా నిఘా పెట్టడంతో నిందితుడు సిద్ధిపేటలో తన సోదరుని దగ్గర ఉండగా పట్టుకోవడం జరిగింది. నిందితున్ని పూర్తి స్థాయిలో విచారించి రిమాండ్ కు తరలించినట్లు డీఎస్పీ బాలకృష్ణ రెడ్డి,సీఐ నగేష్, పెద్దేముల్ ఎస్.ఐ వేణుకుమార్ వెల్లడించా రు. నిందితున్ని పట్టుకోవడంతో చాకచక్యంగా వ్యవహరించిన తాండూరుకు చెందిన స్పెషల్ టీమ్ పోలీసులు ఐన శివకుమార్, అంజద్, మున్నయ్య లను డీఎస్పీ,సీఐలు అభినందించారు.

# మద్యం షాపుల దరఖాస్తుల దాఖలు వేళ ఉద్రిక్తత...

- మేడ్చల్ యూనిట్‌కు 4,500, మల్కాజిగిరి యూనిట్‌కు 3,800 దరఖాస్తులు ఇంకా క్యూలు కొనసాగుతున్నాయి
- గత యేడాది మేడ్చల్‌లో 7,519, మల్కాజిగిరిలో 6,722 దరఖాస్తులు నమోదు



**మేడ్చల్ జిల్లా ప్రతినిధి, మేజర్ న్యూస్ (అక్టోబర్ 18):** మద్యం షాపుల కేటాయింపుకు సంబంధించిన దరఖాస్తుల స్వీకరణ గడువు శనివారంతో (అక్టోబర్ 18)ముగియ నుండగా, చివరి గంటల్లో అభ్యర్థులు భారీగా తరలివచ్చారు. సాయంత్రం 7 గంటల వరకు మేడ్చల్ యూనిట్‌కు 4,500, మల్కాజిగిరి యూనిట్‌కు 3,800 దరఖాస్తులు నమోదయ్యాయి. ఫిరాదీగూడలోని పలనీ కన్వెన్షన్ సెంటర్ వద్ద భారీ క్యూలు కొనసాగుతూనే ఉండటంతో, దాఖలు ప్రక్రియ ఇంకా కొనసాగుతోంది. అధికారులు అర్ధరాత్రివరకు దరఖాస్తుల స్వీకరణ కొనసాగే అవకాశం ఉందని తెలిపారు.

**ఇంకా సమయం పడే తుది నివేదిక:**

సాయంత్రం వరకు నమోదైన దరఖాస్తుల సంఖ్య పెరుగుతూనే ఉండటంతో, తుది నివేదిక సిద్ధం కావడానికి కొంత సమయం పట్టవచ్చని అధికారులు పేర్కొన్నారు. చివరి నిమిషాల్లో దరఖాస్తులు ఎక్కువగా రావడంతో సెంటర్ వద్ద టెన్షన్ వాతావరణం నెలకొంది.

**గతసారి దరఖాస్తులు ఎక్కువే..**

గతసారి జరిగిన మద్యం షాపుల టెండర్లలో మేడ్చల్ యూనిట్‌లో 7,519, మల్కాజిగిరి యూనిట్‌లో 6,722 దరఖాస్తులు నమోదయ్యాయి. ఈసారి ఆ సంఖ్య కొద్దిగా తక్కువగా ఉన్నప్పటికీ, చివరి నిమిషం వరకు దరఖాస్తుల సంఖ్య



మరింత పెరిగే అవకాశం ఉందని అధికారులు అంచనా వేస్తున్నారు.

**23న కలెక్టర్ సమక్షంలో డ్రా..:**

మద్యం షాపుల కేటాయింపుకు సంబంధించిన డ్రా ఈ నెల 23న నిర్వహించనున్నారు. ఈ కార్యక్రమం జిల్లా కలెక్టర్ మను చౌదరి సమక్షంలో జరుగనుంది. ఎంపిక ప్రక్రియ పారదర్శకంగా సాగేందుకు అవసరమైన అన్ని ఏర్పాట్లు పూర్తి చేసినట్లు ఎక్సైజ్ సూపరింటెండెంట్లు నవీన్ కుమార్, ఎస్.కె. ఫయీజుద్దీన్ తెలిపారు.

**కఠిన నిబంధనలు అమలులోనే..**

డ్రా అనంతరం లైసెన్స్ పొందిన షాపులు ఎక్సైజ్ చట్టాలను కచ్చితంగా పాటించాలని అధికారులు సూచించారు. ఎటువంటి అక్రమాలు చోటు చేసుకున్నా కఠిన చర్యలు తప్పవు అని హెచ్చరించారు.



# మహేశ్వరంలో బీసీ బంద్ విజయవంతం



**మహేశ్వరం, మేజర్‌న్యూస్(అక్టోబర్ 18):** బీసీలకు 42 శాతం బీసీల రిజర్వేషన్ల సాధనకై తలపెట్టిన బీసీ బంద్ మహేశ్వరంలో విజయవంతం అయింది. శనివారం మహేశ్వరం మండల కేంద్రంలో బీసీ జేఏసీ, కాంగ్రెస్, బీఆర్ఎస్, సీపీఎం పార్టీలు బంద్‌లో పాల్గొన్నారు. బీజేపీ మండల పార్టీ అధ్యక్షులు టి.యాదీష్ ఆధ్వర్యంలో బీసీ బంద్ మద్దతు ప్రకటించారు. ఈసందర్భంగా బీజేపీ జిల్లా ప్రధానకార్యదర్శి మిద్దె సుదర్శన్‌రెడ్డి పాల్గొని మాట్లాడుతూ...రాష్ట్రంలో స్థానిక ఎన్నికల్లో 42 శాతం రిజర్వేషన్లను బీసీలకు ఇస్తానని చెప్పి తెలంగాణ సీఎం కాలం గడుపుతూ.. రాష్ట్ర ప్రజలను మోసం చేస్తున్నారని ఆరోపించారు. బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు వచ్చే వరకు బీసీ జేఏసీకి మద్దతు తెలుపుతామని తెలిపారు. కార్యక్రమంలో బీజేపీ జిల్లా నాయకులు కాసాని రమేష్, మండల ప్రధానకార్యదర్శి బుత్తుల ఉపేందర్,మండల నాయకులు కాసాని ఆనంద్, బుగ్గని శంకర్,ఏ.మల్లేష్, బొమ్మ దేవేందర్, బీజేవైయం నాయకులు బస్వ రఘు గౌడ్, బొర్ర మాధవ్, బూత్ అధ్యక్షులు మోతే యాదయ్య, బొర్ర మహేష్, మహేందర్, బాబు, చంటి, గోవర్ధన్, రవీందర్, జనార్ధన్ తదితరులు పాల్గొన్నారు.

# ఇంజక్షన్ వికటించి గర్భిణి మృతి

**ఆసుపత్రి ముందు మృతురాలి కుటుంబీకులు, బంధువులు ఆందోళన**



ఆసుపత్రి ముందు రోడ్డుపై ఆందోళన చేస్తున్న మృతురాలి బంధువులు, గ్రామస్థులు



మృతురాలు మానస (ఫైల్ ఫోటో)

**మంచాల, మేజర్ న్యూస్ (అక్టోబర్ 18) :** ఐరన్ ఇంజక్షన్ వికటించి గర్భిణి మృతిచెందిన ఘటన మండలంలోని లింగంపల్లి గ్రామంలో శనివారం చోటుచేసుకుంది. ఈ ఘటనకు సంబంధించిన వివరాలు ఇలా ఉన్నాయి.. మండలంలోని లింగంపల్లి గ్రామానికి చెందిన పంతంగి మానస (25) 7 నెలల గర్భిణి. శుక్రవారం ఆమె ఐరన్ ఇంజక్షన్ కోసం మండల కేంద్రంలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రానికి వెళ్లింది. వైద్యులు ఇంజక్షన్ ఇచ్చిన కొద్దిసేపటికే అస్థవ్యస్థకు గురవడంతో మెరుగైన వైద్యం కోసం నగరంలోని ఉస్మానియా ఆసుపత్రికి తరలించారు. చికిత్స పొందుతూ ఆమె శనివారం మృతి చెందింది. ఎలాంటి టెస్టులు చేయకుండా వైద్యులు ఐరన్ ఇంజక్షన్ ఇవ్వడంతోనే మానస మృతి చెందిదని ఆరోపిస్తూ తమకు న్యాయం చేయాలంటూ మృతురాలి బంధువులు, గ్రామస్థులు ప్రాథమిక ఆసుపత్రి ముందు బైఠాయించారు. ఈ ఘటనపై బాధిత కుటుంబానికి న్యాయం చేయాలంటూ ప్రజా సంఘాల నాయకుడు కంబాలపల్లి బాస్కర్, బీఎస్పీ జిల్లా ఇంచార్జీ పల్లాటి రాములు, ఎంఆర్‌పీఎస్ మండల అద్యక్షుడు సుధాకర్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. మృతురాలి కుటుంబానికి న్యాయం చేస్తామని జిల్లా వైద్యాధికారులు హామీ ఇవ్వడంతో ఆందోళన విరమించారు.

# అజంతా కేఫ్ నిర్వాకం

- మైసూర్ బోండాలో పురుగులు
- తనిఖీలు చేయవ లసిన అధికారులు జరిమానాలతో సర్దిపెట్టుకుంటున్నారు



**గండిపేట మేజర్ న్యూస్ (అక్టోబర్ 18):** బండ్లగూడ జాగిర్ మున్సిపల్ కార్పొరేషన్‌లో హోటల్ యజమానుల నిర్లక్ష్యం కారణంగా పురుగులు ఉన్న బొండాలను క స్టమర్లకు సరఫరా చేశారు. స్థానికంగా ఉండే నితిన్ అనే వ్యక్తి రోజు మాదిరిగానే శనివారం ఉదయం టిఫిన్ తీసుకొవడానికి హిమగిరి నగర్ కాలనీలో ఉన్న అజంతా కేఫ్‌కు వెళ్లి ప్లేట్ బొండాన్ని పార్సల్ చేయించి ఇంటికి తీసుకొని వెళ్లాడు. టిపిన్ తినే సమయంలో బొండాలో పురుగు కనిపించడంతో ఆందోళన చెందాడు. ఇదే విషయమై హోటల్ యజమానికి తెలుపగా నిర్లక్ష్యంతో సమాదానం చెప్పాడు. ఆగ్రహించిన కస్టమర్ కార్పొరేషన్ అధికారులకు పిర్యాదు చేయడంతో వారు వెంటనే స్పందించి సదరు అజంత హోటల్ యజమానికి 10వేల రూపాయలు జరిమాన విధించారు. ఈ సందర్భంగా వినియోగదారుడు మాట్లాడుతూ పుడ్ పేరుతో ప్రజల ప్రాణాలతో చెలగాటం ఆడుతున్నారని అన్నారు. అధికారులు ఎప్పటికప్పుడు హోటల్స్‌పై తనిఖిలు చేసి ప్రజల ప్రాణాలను కాపాడాలని అన్నారు. తూతూ మంత్రంగా తనిఖిలు చేసి వారిచ్చే కాసులకు కక్కుర్తి పడి వదిలేయవద్దని అన్నారు. ఎవరైనా హోటల్లో బోజనం చేసేటప్పుడు క్షున్నంగా పరిశీలించి బోజనం చేయాలని అన్నారు.



# బీసీ సంఘాల డిమాండ్ న్యాయమైంది

## దోమ మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు మాలి విజయ్ కుమార్ రెడ్డి

**దోమ, మేజర్ న్యూస్ (అక్టోబర్ 18)**: శనివారం నాడు దోమ మండల కేంద్రంలో బీసీ సంఘం ఆధ్వర్యంలో బీసీలకు 42 శాతం రిజర్వేషన్ల కోసం చేపట్టిన రాష్ట్ర బంధుకు కాంగ్రెస్ పార్టీ తరపున సంపూర్ణ సంఘీభావం తెలుపుతూ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ పక్షాన దోమ మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు మాలి విజయకుమార్ రెడ్డి.. కాంగ్రెస్ పార్టీ నాయకులు,కార్యకర్తలతో కలిసి పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జనాభా ప్రాతిపదికన బీసీ రిజర్వేషన్లు ఇవ్వాలన్న బీసీ సంఘాల డిమాండ్ న్యాయమైన, ధర్మం అయిన డిమాండ్ అని అన్నారు. బీసీలకు 42 శాతం స్థానిక సంస్థల ఎన్నికల్లో రిజర్వేషన్లు ఇచ్చేందుకు కాంగ్రెస్ పార్టీ కట్టుబడి ఉందని ఆయన అన్నారు. బిసి సంఘాలన్నీ ఏకతాటిపై ఉండి రాజ్యాంగబద్ధంగా, ప్రజాస్వామ్య బద్ధంగా శాంతియుత పోరాటాల ద్వారా బీసీలకు తమ వాటా దక్కేంతవరకు ఐక్యంగా ఉద్యమించాలని ఆయన సూచించారు. తెలంగాణ రాష్ట్రంలో బీసీలకు 42 శాతం స్థానిక సంస్థల ఎన్నికల్లో రిజర్వేషన్ కల్పించేందుకు కాంగ్రెస్ పార్టీ తెలంగాణ రాష్ట్ర అసెంబ్లీలో.. అన్ని పక్షాక మద్దతు తో బిల్లును పాస్ చేసి రాష్ట్ర గవర్నర్‌కు పంపించిందని తరువాత చర్యలు ముందుకు సాగేటట్టు రాజ్యాంగ వ్యవస్థల పై



నిరసనలో భాగంగా మాట్లాడుతున్న కాంగ్రెస్ మండల పార్టీ అధ్యక్షులు మాలి విజయ్ కుమార్ రెడ్డి.

వత్తిడి వచ్చే తట్టు .. ఉద్యమించాలని కోరారు... బీసీలపై చిత్తశుద్ధి ఉంటే వెంటనే కేంద్ర ప్రభుత్వం పార్లమెంట్లో చట్టం చేసి రాజ్యాంగంలోని తొమ్మిదవ షెడ్యూల్లో చేర్చి తెలంగాణ రాష్ట్ర బీసీలకు న్యాయం చేయాలని ఆయన ఈ సందర్భంగా డిమాండ్ చేశారు.

ఈ కార్యక్రమంలో సొసైటీ చైర్మన్ ఆగిరాల యాదవ రెడ్డి, మాజీ వైస్ ఎంపీపీ బంగ్లా యాదయ్య గౌడ్, కాంగ్రెస్ జిల్లా అధికార ప్రతినిధి రమేష్ గౌడ్, మార్కెట్ కమిటీ డైరెక్టర్లు శాంత్ కుమార్, బద్రి, మాజీ సర్పంచ్‌లు చాపల వెంకటయ్య, లక్ష్మయ్య, కాంగ్రెస్ పార్టీ నాయకులు రాకొండ అంతిరెడ్డి, మొగులయ్య గౌడ్, మాజీ ఉప సర్పంచ్ కొత్త జంగయ్య, గుర్నాథ్ రెడ్డి, సి.శ్రీనివాస్, ఆనంద్ కుమార్, రమేష్, సంజీవ్ కుమార్, మేకల బాబయ్య, మల్లన్న యాదవ్,గోపాల్, నర్సింలు,వివిధ పార్టీల నాయకులు ప్రజా సంఘాల నాయకులు తదితరులు పాల్గొన్నారు.



# రిజర్వేషన్లకు చట్ట బద్దత కల్పించాలి

## ● మాజీ సర్పంచ్ లనేత కె.రాజిరెడ్డి

**దోమ, మేజర్ న్యూస్ (అక్టోబర్ 18)**: బీసీ లకు 42% రిజర్వేషన్లకు చట్ట బద్దత కల్పించాకే స్థానిక ఎన్నికలు నిర్వహించాలి అని దోమ మండల మాజీ సర్పంచుల సంగం అధ్యక్షులు కె.రాజిరెడ్డితో పాటు పలు పార్టీల నాయకులు పేర్కొన్నారు. శనివారం బీసీ బందుకు మద్దతుగా దోమ మండల కేంద్రంలో జరిగిన నిరసన కార్యక్రమం లోమాజీ జడ్పీటీసీ బీసీ నేత బోయిని లక్ష్మయ్య, బీఆర్ఎస్ మండల పార్టీ అధ్యక్షులు గోపాల్ గౌడ్, మాజీ ఎంపీపీ రాజగోపాల్ చారి, మాజీ వైస్ ఎంపీపీ మల్లేశం, రామన్న మాదిగ, దోమ మండల బీసీ సంఘం అధ్యక్షులు మేకల గోవర్ధన్ ముదిరాజ్, దోమ మండలప్రధాన కార్యదర్శి చందు ముదిరాజ్,బొంపల్లివెంకటేష్,తదితరులు మాట్లాడారు జనాభా ఆధారంగా రిజర్వేషన్‌లు ఇవ్వాలని కోరారు. అన్ని పార్టీల నేతలు కలిసి బీసీ రిజర్వేషన్ పెంపు పై దృష్టి పెట్టాలని కోరారు. బీసీ నేతలు అంత కలిసి బీసీ కులాల వారిని అన్ని సబ్ క్యాస్టులను కలుపుకొని ఒక ప్రణాళిక ప్రకారం నిరసన కార్యక్రమం ప్రణాళికతో నిరసనలు తెలిపి తమ హక్కులను సాధించుకోవాలి అని రాజిరెడ్డి బీసీ నేతలను కోరారు. ఈ కార్యక్రమంలో బిజెపి మండల పార్టీ అధ్యక్షులు బొంగు మల్లేశం, బిజెపి నాయకులు మేకల యాదయ్య, టంకరి మహేష్, సంజీవ్ కుమార్, బాబు, శ్రీకాంత్,వివిధ పార్టీల నాయకులు, ప్రజా సంఘాల నాయకులు తదితరులు పాల్గొన్నారు.




నిరసన కార్యక్రమంలో మాట్లాడుతున్న మాజీ సర్పంచుల సంఘం అధ్యక్షులు కె.రాజిరెడ్డి మాజీ జెడ్పిటిసి బి.లక్ష్మయ్య



# మెడికల్ కళాశాలను ఇతర ప్రాంతాలకు తరలించొద్దు

కొడంగల్, మేజర్‌న్యూస్ ( అక్టోబరు 18): కొడంగల్ మండలంలోని అప్పాయిపల్లిలో మెడికల్ కళాశాలను ఏర్పాటు చేస్తామని భూ సేకరణ చేపట్టి ఇతర ప్రాంతాలకు తరలించడం సరైంది కాదని కెడిపి జేఏసీ కో కన్వీనర్‌లు ఎరన్‌పల్లి శ్రీనివాస్, జీ.సురేశ్ కుమార్, రమేశ్‌బాబు బీఆర్ఎస్ నాయకులు కోట్ల మహిపాల్ డిమాండ్ చేశారు. మెడికల్ కళాశాలను ఇతర ప్రాంతాలకు తరలించొద్దంటూ చేపట్టిన రిలే నిరాహార దీక్ష రెండో రోజు శనివారం అప్పాయిపల్లిలో చేపట్టారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ అప్పాయిపల్లిలో ఏర్పాటు చేస్తామన్న మెడికల్ కళాశాలను ఇతర ప్రాంతాలకు తరలించడం సరైంది కాదన్నారు. కళాశాల ఏర్పాటు కోసం భూ సేకరణ చేపట్టి ఇతర ప్రాంతాలకు తరలించడం సమంజసం కాదన్నారు. కొడంగల్ నుంచి ఎమ్మెల్యేగా గెలుపొందిన రేవంత్‌రెడ్డి సీఎం కావడంతో ఈ ప్రాంతం అభివృద్ధి జరుగుతుందని భావించిన ప్రజలకు విద్యాసంస్థల తరలింపుతో అన్యాయం చేయొద్దు అన్నారు. విద్యాసంస్థల తరలింపు నిర్ణయాన్ని ప్రభుత్వం వెంటనే వెనక్కి తీసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో గ్రామస్థులు శివకుమార్‌సింగ్, వెంకటయ్య, మధు, దత్తు సింగ్, సంగప్ప, మల్లప్ప, గోకుల్‌సింగ్, వెంకటప్ప, రాములుగౌడ్, అమృతప్ప, అశోక్ తదితరులు పాల్గొన్నారు.



అప్పాయిపల్లిలో జేఏసీ ఆధ్వర్యంలో నిరాహార దీక్ష

# బీసీలకు 42శాతం రిజర్వేషన్ ఇవ్వాల్సిందే... : చందర్ నాయక్



**దోమ, మేజర్ న్యూస్ (అక్టోబర్ 18)**: బీసీలకు 42 శాతం రిజర్వేషన్ ఇవ్వాల్సిందేనని దోమ మండల పరిధిలోని గోట్ల చెల్క తాండ(మోత్కుల కుంట తాండ) ఇందిరమ్మ గ్రామ కమిటీ అధ్యక్షులు కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు పాతులవత్ చందర్ నాయక్ అన్నారు. స్థానిక సంస్థల ఎన్నికలలో బీసీలకు 42శాతం రిజర్వేషన్ల సాధనకై బీసీ సంఘాల ఆధ్వర్యంలో దోమ మండల కేద్రంలో శనివారం నాడు బీసీల బంద్ కార్యక్రమానికి కాంగ్రెస్ పార్టీ తరపున సంపూర్ణ మద్దతు తెలియజేశామని బీసీలకు 42 శాతం రిజర్వేషన్ దక్కేల అందరూ ఐక్యతతో ముందుకు సాగాలని వారు తెలియజేశారు.

# సిసిఐకి పత్తి అమ్మాలంటే స్లాట్ బుక్ చేసుకోవాలి

## ● వికారాబాద్ మండల ఏఓ ప్రసన్నకుమారి



**వికారాబాద్, మేజర్ న్యూస్ (అక్టోబర్ 18)**: పత్తి రైతులు సిసిఐకు మద్దతు ధరకు అమ్మాలంటే ఖచ్చితంగా స్లాట్ బుక్ చేసుకోవాలని వికారాబాద్ మండల ఏఓ ప్రసన్నకుమారి ఒక ప్రకటనలో తెలిపారు. ముందుగా ప్రతి రైతు వ్యక్తిగతంగా కపాస్ కిసాన్ అనే మొబైల్ యాప్ ను ప్లే స్టోర్ నుండి డౌన్లోడ్ చేసుకుని తమ యొక్క మొబైల్ నెంబర్‌తో లాగిన్ అయ్యి, స్లాట్ బుక్ చేసుకోవాలన్నారు. స్లాట్ బుక్ అయిన తేదీకి మిల్లుకు పత్తిని తీసుకుని వెళ్లాలని తెలిపారు. స్లాట్ బుక్ చేసుకోకుండా వెళ్తే పత్తి కొనుగోలు చేయుటకు అవకాశం లేదన్నారు. పత్తి వేసిన రైతుల ఫోన్ నెంబర్ యాక్టివేషన్ లేనివారు ఫోన్ నెంబర్ అప్డేట్ చేసుకోవడం కోసం సంబంధిత క్లస్టర్ వ్యవసాయ విస్తీర్ణ అధికారుల దగ్గరికి వెళ్లి చేయించుకోవాలని తెలిపారు.

# కీసరలో విజయవంతమైన బీసీ బంధు



**కీసర,మేజర్ న్యూస్, (అక్టోబర్ 18)**: బీసీలకు 42% రిజర్వేషన్ల అమలు చేయాలని బీసీ నాయకులు నిరసన కార్యక్రమం ఉమ్మడి కీసర మండలంలో చేపట్టారు. వెనుకబడిన వర్గాలకు 42% శాతం రిజర్వేషన్లను స్థానిక సంస్థల ఎన్నికల్లో కల్పించాలని , ఆర్టికల్ 9వ షెడ్యూల్ లో పొందుపరిచి బిసిలకు న్యాయం చేయాలని బిసి నేతలు డిమాండ్ చేశారు. బీసీ జేఏసీ పిలుపుమేరకు తెలంగాణ రాష్ట్ర బందు, బంద్ ఫర్ జస్టిస్ పిలుపుకు మద్దతు తెలుపుతూ కీసర, నాగారం, రాంపల్లి, దమ్మాయిగూడ, అహ్మదుగుడలో అధికార కాంగ్రెస్, బీఆర్ఎస్, బిజెపి పార్టీల ఆధ్వర్యంలో నాయకులు పెద్ద ఎత్తున ఉదయం నుంచి ఊరేగింపులు తీసి బందుకు మద్దతుగా ర్యాలీలు నిర్వహించారు. మండల పరిధిలో ఉన్న వాణిజ్య సంస్థలు, బ్యాంకులు, హొటల్స్, పాఠశాలలు, కళాశాలలు స్వచ్ఛందంగా బందును పాటించారు. ఈ కార్యక్రమంలో ఎస్సి, బీసీ నాయకులు పెద్ద ఎత్తున్న పాల్గొన్నారు.



సూర్య
10
ఆదివారం
19 అక్టోబర్

# బీసీ బంద్ విజయవంతం!

ముషీరాబాద్ మేజర్ న్యూస్ : బీసీ సంఘాల పిలుపుమేరకు టిఆర్ఎస్ పార్టీ తెలంగాణ భవన్ నుండి ర్యాలీగా బయలుదేరి ఆర్టీసీ క్రాస్ రోడ్డు వరకు వచ్చిన బీసీ ఎమ్మెల్యేలు ఆర్టీసీ క్రాస్ రోడ్ లో రాస్తారోకో నిర్వహించి రిజర్వేషన్లు వెంటనే అమలు చేయాలని పలువురు ఎమ్మెల్యేలు ప్రసంగించారు ఈ కార్యక్రమంలో సనత్ నగర్ శాసనసభ్యులు తలసాని శ్రీనివాస్ యాదవ్, ముషీరాబాద్ శాసనసభ్యులు ముఠా గోపాల్, మాజీ మంత్రులు గంగుల కమలాకర్, శ్రీనివాస్ గౌడ్, రాజ్యసభ సభ్యులు వాద్దిరాజు పలువురు మాజీ చైర్మన్ లు యువ నాయకుడు ముఠా జయసింహ, డివిజన్ అధ్యక్షులు, కార్యకర్తలు బీసీ నాయకులు పాల్గొన్నారు.

## బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు కల్పించాలి



### -కొందుర్గులో బీసీ బంద్ ప్రశాంతం



కొందుర్గు, మేజర్‌న్యూస్(అక్టోబర్ 18): బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు తప్పని సరిగా కల్పించాలని అన్ని రాజకీయ పార్టీల నాయకులు, బీసీ సంఘాల నాయకులు డిమాండ్ చేశారు. బీసీ బంద్‌లో భాగంగా శనివారం కొందుర్గు మండలంలో నిర్వహించిన బంద్ ప్రశాంతంగా ముగిసింది. మండల కేంద్రంలోని బస్టాండ్ ముందు ఉన్న షాద్‌నగర్–పరిగి మెయిన్ రోడ్డుపై కాంగ్రెస్, బీఆర్ఎస్, బిజేపి, బీసీ సంఘాల నాయకులు భైఠాయించి, రాస్తారోకో నిర్వహించారు. దాదాపు గంట పాటు రాస్తారోకో నిర్వహించారు. ఇటు షాద్‌నగర్ వైపు అటు పరిగి వైపు లారీలు, డీసీఎంలు, కార్లు, బారులు తీరాయి. ఈ సందర్భంగా రాస్తారోకోలో అన్ని పార్టీల నాయకులు మాట్లాడుతూ రాష్ట్రంలో ఎక్కువ జనాభా ఉన్న బీసీలకు జనాభా ఆధారంగా రిజర్వేషన్లు ఇవ్వాలని డిమాండ్ చేశారు. బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు కల్పించకపోతే, తమ సత్తా ఏమిటో స్థానిక సంస్థల ఎన్నికల్లో చూయిస్తామని బీసీ సంఘాల నాయకులు హెచ్చరించారు.

అంతకు ముందు అన్ని పార్టీల నాయకలు మండల కేంద్రంలోని దుకాణాలను, వ్యాపార సంస్థలను మూయించారు. మరి కొందరూ తమ దుకాణాలను స్వచ్ఛందంగా మూసివేశారు. పోలీసులు అన్ని పార్టీల నాయకులతో మాట్లాడి, రాస్తారోకోను విరమింపజేశారు. రాస్తారోకోలో వివిధ పార్టీల నాయకులు కావలి యాదయ్య, బి మల్లేష్ గౌడ్, రాయికంటి రామస్వామి, బి పెంటయ్య, బి నరేందర్, గోవర్ధన్ గౌడ్, అనిత, కె శ్రీశైలం, బోయ శంకర్, జిబి కృష్ణ, బి మాణయ్య, కె దశరథం, రవి, బి యాదయ్య, నర్సింలు, చేవెళ్ల కృష్ణయ్య, ఈసరి సత్యనారాయణ, వేణుగోపాల్, ఎం రాఘవేందర్, రామకృష్ణగౌడ్, శ్రీధర్‌రెడ్డి, ప్రభుదాస్, ప్రేమ్‌కుమార్, కలాం, జి జగదీశ్వర్ గౌడ్, లింగమయ్య గౌడ్, మల్లేష్, కె బాల్‌రాజ్, దర్గా రాంచంద్రయ్య, రెడ్డి నర్సింలు, నర్సింలు గౌడ్, ప్రభాకర్, దయ్యాల శేఖర్, ప్రవీణ్‌కుమార్, కారుకొండ యాదగిరి, చీలం రాజు, కాశ మల్లేష్ తదితరులు పాల్గొన్నారు.

## ముగ్గురు పిల్లల నిబంధన ఎత్తివేత

- స్థానిక సంస్థల ఎన్నికల పోటీకి హరువులు
- రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, మంత్రి మండలికి కృతజ్ఞతలు
- ప్రత్యేకంగా షాద్ నగర్ ప్రభుత్వ రంగ సంస్థల చైర్మన్ ఎమ్మెల్యే శంకరన్న ధన్యావాదాలు
- మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు రాజు హర్షం



జిల్లేడు– చౌదరి గూడెం: మేజర్ న్యూస్:( అక్టోబర్:17): మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు రాజు మాట్లాడుతూ ఎన్నో ఏళ్ల నుండి స్థానిక సంస్థల ఎన్నికల లో పోటీచేయాలని ఆశవావుల కోరిక నెరవేరిందని ఈ నిబంధనను ఎత్తివేసిన ప్రభుత్వానికి ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. స్థానిక ఎమ్మెల్యే శంకరన్న కు, ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి సహచర మంత్రుల కు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. ప్రస్తుత స్థానిక సంస్థల ఎన్నికల లో పోటీచేయాల నుకునే అనేక మంది నాయకులు అశావవులకు పోటీ చేయడానికి మార్గం సుగమ మైందని రాజు అన్నారు. ఇద్దరు పిల్లల నిబద్ధతతో అన్ని హంగులు ఉన్న పోటీకి దూరంగా ఉండటం జరిగిందని ఆయన అన్నారు. ప్రభుత్వం తీసుకున్న ఈ నిర్ణయం మంచి శుభ పరిణామం అని రాజు అన్నారు.

## బీసీలకు మద్దతుగా సిపిఎం ఆధ్వర్యంలో నాగార్జున సాగర్ రహదారిపై రాస్తారోకో




యాచారం, మేజర్ న్యూస్ (అక్టోబర్ 18): బీసీ 42 శాతం రిజర్వేషన్ పై బీ సీ సంఘాల తెలంగాణ బంద్ కు మద్దతుగా శనివారం యాచారం చౌరస్తా నాగార్జున సాగర్ రహదారి పై సిపిఎం ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున రాస్తారోకో నిర్వహించారు. ఈ సందర్భంగా సిపిఎం పార్టీ మండల కార్యదర్శి ఆలంపల్లి నర్సింహా మాట్లాడుతూ...కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలకు బీసీ లకు న్యాయం చేయాలని ఉంటే వెంటనే 42 రిజర్వేషన్ కు కావాల్సిన విధి, విధానాలు సమగ్రంగా నిర్వర్తించి, రిజర్వేషన్ అమలు అయ్యేలా చర్య తీసుకొని తమ చిత్త శుద్ధి నిరూపించుకోవాలని సవాల్ చేశారు. గత, నేటి ప్రభుత్వాలు బీసీలను ఓటు బ్యాంకు వరకే వినియోగించుకుంటున్నారని, వారిని ఏ రంగంలో ఎదగనివ్వడం లేదని ఆరోపించారు. నేడు బీసీలు చేస్తున్న తమ న్యాయమైన పోరాటాన్ని గుర్తించాలని, 42 బీసీ రిజర్వేషన్ను వెంటనే అమలు చేయాలని డిమాండ్ చేశారు. బీసీ లకు మద్దతుగా సిపిఎం పార్టీ యాచారం మండల కేంద్రం లోని అన్ని గ్రామాల్లో బంద్ నిర్వహించామని, బీసీ లకు అండగా తమ పార్టీ నిలుస్తుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో సిపిఎం పార్టీ జిల్లా నాయకులు పేరుమండ్ల అంజయ్య, యాచారం మండల కార్యదర్శి వర్గ సభ్యులు పెండ్యాల బ్రహ్మయ్య , జంగయ్య, చందునాయక్, ఫిరాటి వెంకటయ్య,కావలిజగన్ , లాజర్, బాల్ రాజు, తావు నాయక్, ఉడతల జంగయ్య, గౌర్రె కాపరుల సంఘం జిల్లా కార్యదర్శి అమీర్ పేట మల్లేష్,జిఎంపిస్ మండల కార్యదర్శి బిర్లా మల్లేష్ , సిపిఎం పార్టీ నాయకులు వినోద్ కుమార్, శ్రీమన్నారాయణ, సీ హెచ్ పుష్ప ,రమేష్, సత్యం , శ్రీరాములు, భూషణ్ , ఆనంద్, భాస్కర్, శ్రీకాంత్,మూలీ జంగయ్య , సురేష్, సోంటే రాములు, కృష్ణ,జేఏసీ నాయకులు బుగ్గ రాములు, మండలి రాములు, యాదగిరి, సిపిఎం పార్టీ నాయకులు పార్టీ సభ్యులు, తదితరులు పాల్గొన్నారు.

## చౌదరి గూడెంలో బిసి బంద్ విజయవంతం

- బిసి సేన ఆధ్వర్యంలో అన్ని పార్టీ లు, అన్ని కులసంగాలు
- జాతీయ బి సి సేన జిల్లా మహిళా కార్యదర్శి జయ శ్రీకాంత్



జిల్లేడు– చౌదరి గూడెం: మేజర్ న్యూస్:( అక్టోబర్:18): తెలంగాణ రాష్ట్ర జే ఏ సి. అర్. కృష్ణయ్య పిలుపు మేరకు చౌదరి గూడెం మండల కేంద్రము లో శనివారం నాడు ఉదయం ధర్నా, బి సి బంద్ నిర్వహించడం జరిగిందని జయ శ్రీకాంత్ తెలిపారు. అమే మాట్లాడుతూ మా బి సి ల వాట మాకు వచ్చే వరకు వదిలే ప్రసక్తే లేదని అమే తెలిపారు. బి సి లకు వచ్చే 42 శాతం రిజర్వేషన్లు వచ్చే వరకు ఎంతకైనా తెగించి కొట్లాడి సాధిస్తామని జయ శ్రీకాంత్ అన్నారు. ఈ బంద్ విజయవంతం అయిందని అమే తెలిపారు. ఈ బంద్ లో అన్ని పార్టీల నాయకులు పాల్గొన్నట్లు అమే తెలిపారు. అనంతరం బి ఆర్ ఎస్ పార్టీ అధ్యక్షుడు సయ్యద్ హాఫిజ్ మాట్లాడుతూ 42 శాతం రిజర్వేషన్లు సాధించేవరకు ఈ పోరాటం అగదుఅని హాఫిజ్ తెలిపారు. కామారెడ్డి లో బి సి డిక్ల రేషన్ ను పూర్తిస్థాయిలో అమలు చేయాలని ఆయనడిమాండ్ చేశారు. అనంతరం మాజీ సింగిల్ విండో వైస్ చైర్మన్ పాడ కంటి వెంకటేష్ మాట్లాడుతూ బి సి రిజర్వేషన్ల పేరుతో రాష్ట్ర కాంగ్రెస్ పార్టీ డ్రామాలు చేస్తోంది అని ఆయన అన్నారు. చట్ట బద్ధత, కానీ ఈ బిల్లు ఆమోదం పొందదు అని తెలిసికూడా బి సి ల పై కపట ప్రేమ చూపిస్తుంది అంటూ ఆయన అవేదన వ్యక్తం చేశారు. అనంతరం మండల మాజీ సర్పంచుల సంఘం అధ్యక్షుడు మిది గడ్డ బాబు రావు మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం ఎమ్మెల్యే ఎలక్షన్లలో ఇచ్చిన హామీని నిలబెట్టుకోవాలని కావాలని అసెంబ్లీలో బిల్లు ఆమోదం పొందిన తర్వాత గవర్నరు కు ఆమోదం కొరకు పంపించారని ఆయన తెలిపారు. ఈ బిల్లును కోర్టు అడ్డుకుంటుందని తెలిసి కూడా స్థానిక సంస్థల ఎన్నికల కు వెళ్ళింది కాంగ్రెస్ పార్టీ కాదా అని ఆయన ప్రశ్నించారు. ఇంకా బి సి లను మోసం చేసేందుకు ప్రయత్నిస్తే ఊరుకోమని హెచ్చరించారు. స్వాతంత్రం వచ్చిన ఎన్నో దశాబ్దాలు గడిచినా బి సి లను అన్ని రంగాలలో వెనుకబడి ఉన్నారు అని బాబురావు అన్నారు. బి జే పి పార్టీ అయిన కాంగ్రెస్ పార్టీ అయిన బి సి లను మోసం చేసేందుకు ప్రయత్నిస్తే ఊరుకోమని ఆయన అన్నారు. పార్టీలకు అతీతంగా బి సి లు ఉద్యమించి తమ వాట మాకు న్యాయం జరిగే వరకు సాధించుకునే వరకు అన్ని పార్టీల బి సి నాయకులు కార్యకర్తలు మన బి సి సత్తాను చాటాలని బాబురావు పిలుపు నిచ్చారు. ఈ కార్యక్రమంలో బి సి సేన అధ్యక్షుడు బోయ చెన్నయ్య, గుబ్బం పల్లి బి సి సేన అధ్యక్షుడు పెద్ద కు ర్వ రమేశ్, మాజీ ఎం పి టి సి ప్రమోద్ రావు, హొటల్ అజ్మారి, మసు ల సత్తయ్య, కావాలి వెంకటేశ్, వర్కల శివరాజ్, తుమ్మల పల్లి రామచంద్రయ్య, బంగారు రాములు, గుబ్బం పల్లి పెద్ద కు ర్వ మల్లేష్, గుబ్బం పల్లి బి. అంజయ్య, గుబ్బం పల్లి శ్రీనివాస్ చారి బి జే పి పార్టీ అధ్యక్షుడు ఎది ర రాజు, కోనేరు శ్రీనివాస్, కోనేరు నర్సింగ్ రావు, బోయ కుర్మయ్య, ఎది ర మురళి, వివిధ పార్టీల నాయకులు కార్యకర్తలు పెద్ద ఎత్తున పాల్గొ నీ బంద్ విజయవంతం చేశారు.



## రోగనిరోధక ఔషధాలపై అవగాహన

శంషాబాద్, మేజర్ న్యూస్ (అక్టోబర్ 18) : రోగ నిరోధానికి ఉపయోగించే ఔషధలపై ప్రజలు అవగాహనతో పాటు అప్రమత్తంగా ఉండాలంటూ శుక్రవారం రంగరెడ్డి జిల్లా అసిస్టెంట్ డైరెక్టర్ తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రజలు ,వైద్యుల సలహా మేరకు తమకు అవసరమైన ఔషధాలను మాత్రమే వాడకుండా ఇష్టం వచ్చినట్లు ఔషధాలను వాడి ప్రాణాలను కోల్పోతున్నారని అన్నారు. మోతాదుకు మించి ఔషధాలు వాడినట్లయితే కొన్ని సందర్భాల్లో ప్రాణాలు పోయే అవకాశం ఉందన్నారు. క్లిష్ట సమయాల్లో, సర్జరీలలో ఉపయోగించే మందులు మత్తును కలిగిస్తాయి .వాటిని ఎవరైనా అనవసరంగా వాడినట్లయితే తమ దృష్టికి తీసుకురావాలని అన్నారు. మందుల షాపుల యాజమాన్యాలు సైతం డాక్టర్ ప్రిస్క్రిప్షన్ లేకుండా ఇవ్వడం గానీ ఓకే ప్రిస్క్రిప్షన్ పై పలుమార్లు మందులు ఇవ్వడం అనేది చట్ట విరుద్ధం .మత్తు మందుల తయారీ , మందుల అక్రమ రవాణా, గర్భస్రావ కిట్లు అమ్మకం, సరైన ప్రిస్క్రిప్షన్ లేకుండా మత్తు కలిగించే ఔషధాల అక్రమ అమ్మకం, ఔషధాలకు సంబంధించి ఏమైనా ఇతర చట్ట విరుద్ధ కార్యక్రమాలు ప్రజలు దృష్టికి వచ్చినట్లయితే వెంటనే టోల్ ఫ్రీ నెంబర్ 1800- 599- 6969 కు ఉదయం 10:30 నుండి సాయంత్రం 5 గంటల వరకు అన్ని పని దినాలలో సమాచారం ఇవ్వాలన్నారు. ఈ మెయిల్ %ం ఎ్ఞవశ్రీఖఅస్త్రుఖుఖుఏస్త్రఎ్ఞఅశ్రీ. ఎశీఎ% కు అదేవిధంగా సంబంధిత డ్రగ్ ఇన్స్పెక్టర్ లేదా అసిస్టెంట్ డైరెక్టర్ కు నేరుగా తెలియజేయుచున్నారు అందుకు సంప్రదింపు నెంబర్లు వారి అధికారిక వెబ్సైట్లో .http://d ca.telangana.gov.in//keycntacts.phpకి సైతం మీ సమాచారాన్ని అందించవచ్చున్నారు. సమాచారం ఇచ్చిన ప్రజల యొక్క వివరాలను గోప్యంగా ఉంచుతామన్నారు. ప్రజల సహకారంతో తెలంగాణలో చట్ట విరుద్ధమైన మత్తు మందుల(ప్రిస్క్రిప్షన్ మందుల) తయారీ మరియు విక్రయాన్ని అరికట్టవచ్చున్నారు. అదేవిధంగా మత్తుమందుల వ్యసన వల్ల కలిగే ప్రమాదాల నుండి మాన సమాజాన్ని రక్షించవలసిన బాధ్యత మనందరిపై ఉందన్నారు ఈ సందర్భంగా సీఇట్ స్టాపిట్ సేవ్ ఇట్ లైఫ్ అనే నినాదాన్ని ఇచ్చారు.

## బీసీలకు 42% రిజర్వేషన్ సాధన కోసం ఆందోళన తీవ్రం

సోమాజిగూడ/మేజర్ న్యూస్:తెలంగాణ రాష్ట్రంలోని బడుగు, బలహీన వర్గాల బీసీలకు 42% రిజర్వేషన్ కల్పించాలని రాష్ట్ర అసెంబ్లీ ఆమోదించిన తీర్మానాన్ని గవర్నర్‌కు పంపినప్పటికీ, ఆ తీర్మానం ఆరు నెలలుగా పెండింగ్‌లో ఉందని బీసీ నాయకులు ఆగ్రహం వ్యక్తం చేశారు. గవర్నర్ ఆలస్యం చేస్తుండగా, కేంద్ర ప్రభుత్వం వెంటనే ఈ బిల్లును ఆమోదించి 9వ షెడ్యూల్‌లో చేర్చాలని వారు డిమాండ్ చేశారు.విద్య, ఉద్యోగాలు, రాజకీయాల్లో బీసీలు తీవ్రంగా వెనుకబడ్డారని ఆవేదన వ్యక్తం చేసిన నాయకులు, రిజర్వేషన్ అమలులో జాప్యం అంగీకారయోగ్యం కాదని హెచ్చరించారు.బంద్‌లో భాగంగా ఈ రోజు ఖైరతాబాద్‌లో బీసీ నాయకులు బీసీ బరిజర్వేషన్స్ ను అడ్డుకునేందుకు కోర్టు లో పిటిషన్ వేసిన మాధవరెడ్డి బొమ్మను దహనం చేశారు. "మా హక్కులను సాధించుకోవడమే మా లక్ష్యం. అగ్రకులాల ఆధిపత్యానికి తావు ఇవ్వం" అని బీసీ నాయకులు ప్రకటించారు.

# మూడు చింతలపల్లిలో ప్రశాంతంగా బీసీ బంద్...

- 42 శాతం రిజర్వేషన్లు అమలు చేయాలని డిమాండ్
- ఏఎంసీ చైర్మన్ బొమ్మలపల్లి నర్సిములు యాదవ్



**శామీర్ పేట, మేజర్ న్యూస్ (అక్టోబర్ 18):** తెలంగాణలో బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు కల్పించాలని డిమాండ్ చేస్తూ శనివారం మూడు చింతలపల్లి మున్సిపాలిటీలో బీసీ జేఏసీ బంద్ విజయవం తంగా, ప్రశాంతంగా జరిగింది. మున్సిపాలిటీ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు దోసకాయల వెంకటేష్ ఆధ్వర్యంలో ర్యాలీ నిర్వహించి, మున్సిపాలిటీ కేంద్రంలో వ్యాపార సముదాయాలు, విద్యాసంస్థలు మూసివేయించారు. అనంతరం వీరారెడ్డి విగ్రహం వద్ద ధర్నా చేపట్టి, బీసీల న్యాయహక్కుల కోసం నినాదాలు చేశారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ,.. బీసీలకు స్థానిక సంస్థల ఎన్నికల్లో తగిన అవకాశాలు కల్పించాలనే ఉద్దేశంతో సీఎం రేవంత్ రెడ్డి, టీపీసీసీ అధ్యక్షుడు మహేష్ కుమార్ గౌడ్‌ల ఆధ్వర్యంలో జీవో నెం.9 విడుదల చేసినప్పటికీ, కేంద్ర ప్రభుత్వం చట్టబద్ధత కల్పించకుండా నిర్లక్ష్యం ప్రదర్శిస్తోందని తీవ్రంగా విమర్శించారు. బీసీలకు న్యాయం జరిగే వరకు పోరాటం కొనసాగుతుం దని స్పష్టం చేశారు. ఈ బంద్‌కు ఏఎంసీ చైర్మన్ బొమ్మలపల్లి నర్సిములు యాదవ్ మద్దతు తెలిపారు. బీసీలకు రాజ్యాంగబద్ధమైన రిజర్వేషన్లు సాధించే వరకు ఉద్యమం ఆగదని ఆయన పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో నాయకులు బండి జగన్నాథం, నేమురి విష్ణు గౌడ్, జెర్రి పోతుల నర్సింలు, వేణుగోపాల్, కిసరి నర్సిములు, కటికల గోపి ముదిరాజ్, కటికల వైద్యనాథ్, పెద్ది వెంకట్ రెడ్డి, రాజేంద్ర ప్రసాద్ గౌడ్, లక్ష్మణ్, పట్టా బాల్ నరసింహ, శ్రీకాంత్ గౌడ్, తిరిపిగళ్ళ జహంగీర్, ఆకుల నాగేష్, ప్రవీణ్ యాదవ్, మర్రి సాయి కుమార్ తదితరులు పాల్గొన్నారు.




బీసీల న్యాయహక్కుల కోసం సాగిన బంద్‌లో ప్రజల ఐక్యత, ఆవేశం ప్రతిబింబించింది.

# 59 మద్యం షాప్‌లకు 1963 ధరఖాస్తులు

## చివరి రోజు పెద్ద ఎత్తున టెండర్లను వేసి దరఖాస్తుదారులు



**వికారాబాద్, మేజర్ న్యూస్ (అక్టోబర్ 18)::** వికారాబాద్ జిల్లా 59 మద్యం దుకాణాల టెండర్లకు చివరి రోజు పెద్ద ఎత్తున ధరఖాస్తులు చేసుకున్నారు. శుక్రవారం వరకు మొత్తం 1044 ధరఖాస్తులు రాగ శనివారం ఒక్కరోజే 649 ధరఖాస్తులు వచ్చాయి. దీంతో మొత్తం ధరఖాస్తుల సంఖ్య 1963కి చేరింది. చివరి రోజులు ధరఖాస్తు దారులు పెద్ద ఎత్తున ఎక్సైజ్ కార్యాలయానికి చేరుకొని టెండర్లు వేశారు. అయితే గత సంవత్సరం 59 మద్యం షాప్‌లకు 2637 ధరఖాస్తులు రాగా ఈ సారి మొత్తం 1963 టెండర్లువ వేశారు. దరఖాస్తుల సంఖ పెంచేందుకు శనివారం అర్ధరాత్రి వరకు ఎక్సైజ్ శాఖ అధికాలు ధరఖాస్తులు స్వీకరణ ప్రక్రియ కొనసాగించారు.

# విద్యుత్ స్తంభం మీద తీగల వలయం...

- ప్రమాదం పొంచి ఉంది!
- వర్షాకాలంలో నిర్లక్ష్యం మరింత ప్రమాదకరం



**మేడ్చల్, మేజర్ న్యూస్ (అక్టోబర్ 18):** ఎల్లంపేట మున్సిపాలిటీ పరిధిలోని జాతీయ రహదారి వెంబడి ఉన్న విద్యుత్ స్తంభాలు ప్రమాదకరంగా మారాయి. పచ్చని తీగలు స్తంభం పై వరకు అల్లుకోవడంతో విద్యుత్ సిబ్బంది మరమ్మత్తుల కోసం స్తంభం ఎక్కడం అసాధ్యమైంది. ఈ కారణంగా తరచూ విద్యుత్ సరఫరా నిలిచిపోతూ వినియోగదారులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు.

ప్రతిరోజూ విద్యుత్ శాఖ అధికారులు ఈ రహదారి గుండా ప్రయాణించినప్పటికీ, స్తంభాలపై పెరిగిన తీగలను గమనించకపోవడం నిర్లక్ష్యానికి నిదర్శనంగా మారింది. వర్షాకాలం కావడంతో ఈ తీగలు తడి చెంది విద్యుత్ ప్రవాహం తగిలే ప్రమాదం మరింత పెరిగింది. ఏ క్షణమైనా ప్రమాదం సంభవించే అవకాశం ఉందని స్థానికులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. "స్తంభాలపై పచ్చని తీగలు పూర్తిగా కప్పేశాయి. ఎవరో తాకినా లేదా తడి సమయంలో దగ్గరగా వెళ్లినా ప్రమాదం తప్పదు. అధికారులు వెంటనే స్పందించి ఈ తీగలను తొలగించాలి," అని స్థానిక ప్రజలు కోరుతున్నారు. స్థానికులు విద్యుత్ శాఖ ఉన్నతాధికారులకు విజ్ఞప్తి చేస్తూ,.. ఎల్లంపేట పరిధిలోని జాతీయ రహదారి వెంబడి ఉన్న స్తంభాలను అత్యవసరంగా పరిశీలించి, తీగలను తొలగించి, ప్రజా భద్రతకు చర్యలు తీసుకోవాలని కోరుతున్నారు. ప్రజల ప్రాణ భద్రత కోసం విద్యుత్ శాఖ అధికారులు తక్షణమే స్పందించాలని స్థానికులు డిమాండ్ చేస్తున్నారు.

# ఫైర్ సేఫ్టీ నిబంధనలు తప్పక పాటించాలి

## అసిస్టెంట్ జిల్లా ఫైర్ ఆఫీసర్ ధనుంజయ రెడ్డి

**శామీర్ పేట, అక్టోబర్,18 (మేజర్ న్యూస్):** దీపావళి వేళ ఎలాంటి ప్రమాదాలు జరగకుండా ప్రతి పటాకుల దుకాణదారుడు ఫైర్ సేఫ్టీ నిబంధనలు కచ్చితంగా పాటించాలి అని అసిస్టెంట్ జిల్లా ఫైర్ ఆఫీసర్ ధనుంజయ రెడ్డి సూచించారు.

శనివారం ఆయన విలేకరులతో మాట్లాడుతూ, పటాకులు విక్రయించే దుకాణాల వద్ద పటాకులు కాల్చకూడదని, దుకాణాల చుట్టుపక్కల భద్రతా ఏర్పాట్లు తప్పనిసరిగా ఉండాలని అన్నారు. బాల కార్మికులను పనిలో పెట్టుకోవడం నిషేధం అని హెచ్చరించారు. "ఎవరైనా నియమాలను ఉల్లంఘిస్తే కఠిన చర్యలు తప్పవు" అని ఆయన స్పష్టం చేశారు.

**భద్రతా చర్యలు తప్పనిసరి**

దుకాణాల వద్ద వాహనాలను కనీసం 10 మీటర్ల దూరంలో పార్కింగ్ చేయాలని, పటాకుల డబ్బాలు లేదా ఇతర కాగితాలను దుకాణాల వద్ద డంప్ చేయకూడదని సూచించారు. ప్రతి షాప్‌లో కనీసం రెండు డ్రమ్ముల నీరు అందుబాటులో ఉంచాలని ఆదేశించారు.

**అత్యవసర ఫైర్ సేవలు**

ప్రమాద సమయంలో వెంటనే 100కు కాల్ చేయాలని, అలాగే ఇతర అత్యవసర సందర్భాల్లో శామీర్ పేట ఫైర్ స్టేషన్ మొబైల్ నెంబర్ 87126 99398కు సంప్రదించాలని తెలిపారు. దీపావళి పండుగను ప్రజలు ప్రశాంతంగా, సురక్షిత వాతావరణంలో జరుపుకోవాలని కోరుతూ, ప్రజలందరికీ ముందస్తుగా దీపావళి శుభాకాంక్షలు తెలిపారు.



# మాజీ సర్పంచ్ దౌర్జన్యం...

- చట్టపరమైన చర్యలు తీసుకోవాలి..
- భూ వివాదంలో దాడి
- బాధితుల ఆరోపణ

**పూడూర్,మేజర్ న్యూస్ (అక్టోబర్ 18):** భూవివాదంలో దౌర్జన్యంగా తన కుమారుడిపై దాడి చేశారని రాకంచెర్ల గ్రామానికి చెందిన బికే నాయక్ పత్రిక సమావేశంలో తెలిపారు.

పూడూర్ మండల పరిధిలోని రాకంచెర్ల గ్రామానికి చెందిన మాజీ సర్పంచ్ పెంటయ్య, అతని సోదరుడు భీమ్ రాజ్‌లు కలిసి తన కుమారుడైన ప్రభాత్‌పై దాడి చేశారని ఆరోపించారు. శనివారం ఉదయం 10 గంటల సమయంలో పొలానికి వెళ్లే దారిని తవ్వడంతో ఈ ఘటన జరిగినట్లు తెలిపారు. సర్వే నంబర్ 74 గ్రామానికి సంబంధించిన దారిని అడ్డంగా కాలువ తీసి గ్రామస్థులకు ఇబ్బందులు కలగజేస్తున్నారని తెలిపారు. ఇట్టి విషయమై హైదరాబాద్కు చెందిన ఓ వ్యక్తి స్థానిక పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు చేయగా ఎస్సై తన సిబ్బందితో పంచనామాకు వెళ్లినట్లు గ్రామస్తులు తెలిపారు. గ్రామానికి సంబంధించిన పొలిమేర మూడు గ్రామాలకు వెళ్లే దారిలో కాలువలు ఎందుకు తీసారని ప్రశ్నించగా పోలీసుల ముందే దాడి చేశారని అన్నారు. 74 సర్వే నెంబర్లు మాజీ సర్పంచ్‌కి వారి కుటుంబ సభ్యులకు అక్కడ ఒక కుంట భూమిలేదని గ్రామస్తులు విలేకరుల సమావేశంలో వెల్లడించారు. పేదలపై దాడులు చేస్తూ దౌర్జన్యాలకు దిగుతున్నారని గ్రామస్తులు వాపోయారు. వారి నుండి హాని ఉందని మీడియా ముందు తెలిపారు. ఈ కార్యక్రమంలో జంగయ్య,కరీం, నరసింహ,అనిల్, మహేందర్, ఉస్మాన్,కృష్ణ,శీను గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.



# బిసిలకు 42% రిజర్వేషన్‌లు అమలు చేయాలి

## : టిఆర్పీ నేత సురేష్



**కీసర, మేజర్ న్యూస్, (అక్టోబర్ 18):** తెలంగాణ రాజ్యాధికార పార్టీ వ్యవస్థాపక అధ్యక్షుడు ఎమ్మెల్సీ తీన్మార్ మల్లన్న పిలుపు మేరకు టీఆర్పీ జిల్లా నాయకులు రామారం సురేష్ అధ్యక్షతన బీసీ 42% రిజర్వేషన్ సాధన లక్ష్యంగా ప్రభుత్వ, ప్రైవేట్ విద్యాసంస్థలను బంద్ చేయించగా అందుకు పూర్తి మద్దతు తెలిపిన కళాశాల, పాఠశాలల ప్రధానోపాధ్యాయులు. తెలంగాణ రాష్ట్రబంద్ లో భాగంగా బీసీలకు 42% రిజర్వేషన్ సాధించడమే లక్ష్యంగా నాగారం మున్సిపల్ రాంపల్లి గ్రామంలో ప్రభుత్వ ప్రైవేట్ విద్యాసంస్థలను స్వచ్ఛందంగా బంద్ చేసి తెలంగాణ బంద్ ను విజయవంతం చేశామని రామారం సురేష్ తెలిపారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ రాజ్యాదికార పార్టీ నేతలు పాల్గొన్నారు.

## బాలాపూర్‌లో ఐదుగురికి ఇందిరమ్మ ఇళ్లు మంజూరు

బాలాపూర్, మేజర్ న్యూస్ (అక్టోబర్ 18):బడంగ్‌పేట్ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోని బాలాపూర్ గ్రామం 15వ డివిజన్‌లో తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ఇందిరమ్మ ఇల్లు పథకంలో భాగంగా అదనంగా ఐదుగురు లబ్ధిదారులకు ఇండ్ల మంజూరు పత్రాలు అందజేయబడ్డాయి.ఈ కార్యక్రమంలో 15వ డివిజన్ కాంటెస్టెడ్ కార్పొరేటర్, ఇందిరమ్మ కమిటీ అధ్యక్షులు బాల్ నింగని జంగయ్య ప్రధాన అతిథిగా పాల్గొని లబ్ధిదారులకు పత్రాలు అందజేశారు. ఈ సందర్భంగా జంగయ్య మాట్లాడుతూ.. పేదలకు గృహం కల్పించడం కాంగ్రెస్ ప్రభుత్వ ప్రాధాన్య లక్ష్యం అని, ప్రతి అర్హ కుటుంబానికి గృహ స్వప్నం సాకారం అయ్యే వరకు కృషి చేస్తామని తెలిపారు.ఈ కార్యక్రమంలో ఇందిరమ్మ కమిటీ సభ్యులు నీరుడి శ్రీరాములు, క్యారగారి శ్రీధర్, ఉషశ్రీ శివకుమార్, 15వ డివిజన్ బీఎంసీ అధికారి రమేష్, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు కప్పాటి ఆంజనేయులు, ఎర్ర సురేందర్, బొర్ర రమేష్, దొబ్బ రవికుమార్ తదితరులు పాల్గొన్నారు.లబ్ధిదారులుగా పెద్దింటి కవిత, ఇబ్రహీం రీచల్, కొంగర పెంటమ్మ, గిల్లా కవిత, చిత్రం యాదమ్మ తదితరులకు మంజూరు పత్రాలు అందజేయబడ్డాయి.



# బీసీలకు 42 శాతం రిజర్వేషన్ అమలు కాంగ్రెస్ సంకల్పం

- "హైకోర్టు స్టే బాధాకరం.. మాజీ వైస్ చైర్మన్ చిగిరింత నరసింహారెడ్డి"
- "బీసీల హక్కుల కోసం అవసరమైతే సుప్రీంకోర్టు వరకు పోరాటం..కాంగ్రెస్ నేతల స్పష్టం"



బాలాపూర్, మేజర్ న్యూస్ (అక్టోబర్ 18): రాష్ట్ర వ్యాప్తంగా బీసీలకు 42 శాతం రిజర్వేషన్ కల్పిస్తూ ఇటీవల జీవో విడుదల చేయడం, ఆజీవో తాత్కాలికంగా నిలిపివేయడం బాధాకరంగా ఉందని మాజీ వైస్ చైర్మన్ చిగిరింత నరసింహారెడ్డి అన్నారు. మహేశ్వరం నియోజకవర్గంలోని బడంగ్‌పేట్ మున్సిపల్ కార్పొరేషన్ బడంగ్ పేట్ చౌరస్తాలో బీసీ సంఘాల ఆధ్వర్యంలో నిర్వహించిన ర్యాలీలో మాజీ వైస్ చైర్మన్ చిగిరింత నరసింహారెడ్డి పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ..బీసీలకు హక్కుగా లభించాల్సిన 42 శాతం రిజర్వేషన్ కల్పిస్తూ తెలంగాణ కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన హామీని నెరవేర్చింది. అయితే ఆ నిర్ణయాన్ని కొందరు వ్యక్తులు హైకోర్టులో సవాలు చేయడంతో తాత్కాలికంగా స్టే విధించడం బాధాకరం" అని తెలిపారు.

కాంగ్రెస్ పార్టీ బీసీలకు న్యాయం చేయాలని సంకల్పించిందని, ఎన్ని అడ్డంకులు ఎదురైనా బీసీలకు 42 శాతం రిజర్వేషన్ అమలుపై ప్రభుత్వం కట్టుబడి ఉందని ఆయన స్పష్టం చేశారు. బీసీల పట్ల ప్రభుత్వానికి ఉన్న చిత్తశుద్ధితో అవసరమైతే సుప్రీంకోర్టు వరకు పోరాడి రిజర్వేషన్ అమలు చేస్తామని చిగిరింత నరసింహారెడ్డి తెలిపారు. ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటీ డైరెక్టర్ బోయపల్లి గోవర్ధన్ రెడ్డి, మాజీ కార్పొరేటర్లు వంగేటి ప్రభాకర్ రెడ్డి, పెద్దబావి సుదర్శన్ రెడ్డి, బండారి మనోహర్, నేనావత్ బాలు నాయక్, రాళ్లగూడెం శ్రీనివాస్ రెడ్డి, అలాగే నాయకులు బోయపల్లి రాఘవేందర్ రెడ్డి, దిండు శ్రీనివాస్ గౌడ్, సుభాన్ యాదవ్, బంగారి అశోక్, బొల్లపల్లి కుమార్, సూర్ణగంటి విజయ్, నయనా చారి, జెల్ల రమేశ్ గౌడ్, తిరుమల్, గిరి ముదిరాజ్, శివ కుమార్, కృష్ణ రెడ్డి, బంగారి మురళీ మోహన్ తదితరులు పాల్గొన్నారు.

## బీసీ రిజర్వేషన్లపై అసలు దోషి బీజేపీయే







తుర్కయంజాల్, మేజర్ న్యూస్,( అక్టోబర్ 18 ) : బీసీ రిజర్వేషన్లపై అసలు దోషి బీజేపీ పార్టీయే అని తుర్కయంజాల్ మున్సిపాలిటీలో సిపిఎం, సిపిఐ, కాంగ్రెస్, బీఎస్పీ పార్టీల నాయకులు డిమాండ్ చేశారు.శనివారం బీసీ బంద్ సందర్భంగా అఖిల పక్షం, సామాజిక, ప్రజా సంఘాలు నిర్వహించిన బంద్ లో పాల్గొన్న సీపీఎం, సీపీఐ, కాంగ్రెస్, బీఎస్పీ శ్రేణులు భారీ ర్యాలీ నిర్వహించి తుర్కయంజాల్ చౌరస్తా నాగార్జున సాగర్ రహదారిపై ఉన్న దుకాణలను, షాపింగ్ మాల్స్, బ్యాంక్ లను మూసివేయించి రాస్తారోకో చేసి బంద్ నిర్వహించారు.ఈ సందర్భంగా అంబేద్కర్ చౌరస్తాలో నిర్వహించిన సభలో పాల్గొన్న సిపిఎం, సిపిఐ, కాంగ్రెస్, బీఎస్పీ పార్టీల మున్సిపల్ కార్యదర్శులు, అధ్యక్షులు డి.కిషన్, ఓరుగంటి యాదయ్య, కొత్తకురుమ మంగమ్మ శివకుమార్, పట్నం రమేష్ లు మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం రాష్ట్రవ్యాప్తంగా కులగణను చేపట్టి బీసీలు 56% గా ఉన్నారని తేల్చిందని అన్నారు.56% గా ఉన్న బీసీలకు 42% రిజర్వేషన్లను కల్పించడం సముచితమైనదని భావించి,తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం అసెంబ్లీ తీర్మానం చేసి కేంద్రానికి పంపిందని అన్నారు. కానీ కేంద్ర ప్రభుత్వం బీసీ రిజర్వేషన్లపై ఎటువంటి నిర్ణయం తీసుకోకుండా కాలయాపన చేస్తున్నదని విమర్శించారు. రాజ్యాంగ సవరణ చేసి తొమ్మిదవ షెడ్యూల్లో చేర్చవలసిన బాధ్యత కేంద్ర ప్రభుత్వానిది కాదా అని ప్రశ్నించారు. కేంద్ర ప్రభుత్వం తన బాధ్యతను విస్మరించి న్యాయస్థానాలపై మోపడం ఎంతవరకు సరైనదని ప్రశ్నించారు.నేడు తలపెట్టిన బీసీ బంద్ లో పాల్గొనే అర్హత బీజేపీకి లేదని అన్నారు. రిజర్వేషన్లను ఉద్దేశపూర్వకంగా అడ్డుకుంటున్న బీజేపీ ఏ ఉద్దేశంతో బంద్ లో పాల్గొంటుందో తెలంగాణ సమాజానికి చెప్పాలని డిమాండ్ చేశారు. తెలంగాణ రాష్ట్రంలోని బీసీలు వేసిన ఓట్లతో గద్దెనెక్కిన ఎనిమిది మంది ఎంపీలు, ఎమ్మెల్యేలు, ముగ్గురు ఎమ్మెల్సీలు కేంద్ర ప్రభుత్వం పై ఒత్తిడి తెచ్చి రాజ్యాంగ సవరణ ద్వారా బీసీ రిజర్వేషన్లకు చట్టబద్ధత కల్పించే విధంగా ఒత్తిడి తీసుకురావాలని డిమాండ్ చేశారు.బీసీ రిజర్వేషన్లపై నేడు తలపెట్టిన బంద్ పూర్తిగా బీజేపీ కపట వైఖరినీ, ధమన నీతినీ, ద్వంద విధానాలను తెలంగాణ సమాజం అర్థం చేసుకోవాలని అన్నారు.తక్షణమే కేంద్రంలోనీ బీజేపీ ప్రభుత్వం రాజ్యాంగ సవరణ చేసి, 9వ షెడ్యూల్ లో చేర్చాలని, 42% నికి చట్ట బద్దత కల్పించాలని డిమాండ్ చేశారు.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు మాజీ కౌన్సిలర్ కాకుమాను సునీల్, గుండ్లపల్లి ధనరాజ్ గౌడ్, మేతరి దర్శన్, సిపిఎం పార్టీ నాయకులు కె.అరుణ్ కుమార్, ఎం. సత్యనారాయణ,ఆశీర్వాదం,భాస్కర్, వెంకట క్రిష్ణ, సిపిఐ నాయకులు కాటం రాజు, శివకుమార్, అనురాధ, బీఎస్పీ నాయకులు వద్దిగళ్ల బాబు, మేతరి కుమార్ తదితరులు పాల్గొన్నారు.

## బాలాపూర్‌లో బీసీ42 శాతం రిజర్వేషన్ డిమాండ్‌తో బంద్ విజయవంతం




బాలాపూర్, మేజర్ న్యూస్ (అక్టోబర్ 18):బాలాపూర్ మండల వామపక్ష పార్టీలు కేంద్రంలో బీసీలకు 42 శాతం రిజర్వేషన్ అమలు చేయాలని డిమాండ్ చేస్తూ వామపక్ష పార్టీల ఆధ్వర్యంలో చేపట్టిన బంద్ విజయవంతంగా ముగిసింది. ఈ బంద్‌లో సిపిఐ, సిపిఎం, సిపిఐ (ఎంఎల్) మాస్ లైన్ పార్టీలు పాల్గొన్నాయి. బంద్ సందర్భంగా ప్రైవేట్ వ్యాపార సంస్థలు, ప్రభుత్వ పాఠశాలలు, బ్యాంకులు మూసివేయబడ్డాయి. ఈ కార్యక్రమంలో సిపిఐ మండల కార్యదర్శి ముకుందం గారి చంద్రశేఖర్ రెడ్డి, సిపిఎం మండల కార్యదర్శి మూడెంటి యాదయ్య, సిపిఐ (ఎంఎల్) మాస్ లైన్ పార్టీ మండల కార్యదర్శి కొల్లూర్ భీమేష్ నేతృత్వం వహించారు. బాలాపూర్ మండల వామపక్ష పార్టీల నాయకులు మాట్లాడుతూ.. బీసీలకు 42 శాతం రిజర్వేషన్ అమలు చేయడంలో కేంద్ర ప్రభుత్వం నిర్లక్ష్యం చూపుతోందని, ప్రజలను అయోమయానికి గురి చేయడానికే బీజేపీ పార్టీ నేడు బంద్‌లో పాల్గొనడం విడ్డూరమని విమర్శించారు. సిపిఎం జిల్లా నాయకుడు గోరింకల నరసింహ మాట్లాడుతూ..ఇప్పటికైనా తెలంగాణకు చెందిన ఇద్దరు కేంద్ర మంత్రులు, బీజేపీ రాష్ట్ర అధ్యక్షులు, ఎంపీలు కేంద్రంతో మాట్లాడి బీసీ రిజర్వేషన్లు సాధించాలిని పేర్కొన్నారు. లేకపోతే బీసీలకు 42 శాతం రిజర్వేషన్‌ను పార్లమెంటులో చట్టబద్ధం చేసి 9వ షెడ్యూల్‌లో చేర్చాలి అని డిమాండ్ చేశారు. ఆయన భవిష్యత్తులో అన్ని రాజకీయ పార్టీలను కలుపుకొని విస్తృత ఉద్యమాలు చేపడతామని హెచ్చరించారు.ఈ కార్యక్రమంలో సిపిఎం సీనియర్ నాయకులు దాసరి బాబు, శేఖర్ యాదవ్, బాలాపూర్ మండల మహిళా సంఘం ప్రధాన కార్యదర్శి బి. యాదమ్మ యాదవ్, రెడ్యా నాయక్, కండ్లపల్లి నరేందర్, శ్రీను నాయక్, శత్రు నాయక్, యాదగిరి చారి, దాసరి ధనుంజయ, మల్లికార్జున్, సత్యం, విజయ్, జగన్, బన్నీ, వెంకయ్య, పాండు నాయక్ తదితరులు పాల్గొన్నారు.



## బీసీలు 62 శాతం కానీ 42 శాతం చూపించడం సమంజసం కాదు

### సీపీఐ జిల్లా నాయకులు పానుగంటి పర్వతాలు




శంషాబాద్, మేజర్ న్యూస్ (అక్టోబర్ 18) : బీసీ హక్కుల సాధన సమితి రంగారెడ్డి జిల్లా ఆధ్వర్యంలో బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు కల్పించాలని జీవో నెంబర్ 9ను అమలు పరచాలని బీసీ హక్కుల సాధన సమితి రంగారెడ్డి జిల్లా ప్రధాన కార్యదర్శి పల్నాటి యాదయ్య ఆధ్వర్యంలో నిరసన కార్యక్రమం శంషాబాద్ పట్టణ కేంద్రం లో నిర్వహించారు. ఈ కార్యక్రమంలో సీనియర్ కమ్యూనిస్టు పార్టీ నాయకులు పుస్తకాల నర్సింగ్ రావు రాష్ట్ర సమితి సభ్యులు ఓరుగంటి యాదయ్య మాట్లాడుతూ... తెలంగాణ రాష్ట్రంలో బీసీలు అందరు కలిసి 62% ఉంటే రాష్ట్ర ప్రభుత్వం 42 శాతానికి స్థానిక ఎన్నికలలో అభ్యర్థులు ఖరారు చేసిన తర్వాత బీసీల కడుపు కొట్టేలా అగ్రకులాలు అవలంబిస్తున్నాయి వాటిని తిప్పి కొట్టడానికి తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా 18 వ తారీఖున పెద్ద ఎత్తున ధర్నా కార్యక్రమం రాస్తారోక నిర్వహించడం జరుగుతది రాష్ట్ర ప్రభుత్వాన్ని దృష్టికి తీసుకువెళ్లి బీసీలకు రావాల్సిన వాటాను తీసుకోవాలని చెప్పేసి వాళ్ళు మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేయడం జరిగినది ఈ కార్యక్రమంలో రాష్ట్ర సమితి సభ్యులు కే రామస్వామి బుద్ధుల జంగయ్య . రైతు సంఘం రాష్ట్ర నాయకులు ప్రభు లింగం సిపిఐ రంగారెడ్డి జిల్లా కార్యవర్గ సభ్యులు రచ మల్ల యాదగిరి ఎం ఏ రియాజ్ నీలమ్మ సిపిఐ మండల కార్యదర్శి నర్రగిరి జిల్లా సమితి సభ్యులు ఆనంద్ గౌడ్ నీలమ్మ రమావత్ సక్రు నాయక్ కమలమ్మ, యాదమ్మ మంజుల చేవెళ్ల మండల కార్యదర్శి సత్తిరెడ్డి గండిపేట్ మండల కార్యదర్శి మల్లేష్ ఇబ్రహీంపట్నం మండల కార్యదర్శి సురేష్ శంకర్పల్లి మండల కార్యదర్శి సుధీర్, బిఓసి రంగారెడ్డి జిల్లా అధ్యక్షులు అన్నెపు ప్రభు. డి జంగయ్య కే రాములు బి చంద్రయ్య ఆనంద్ టి శంకరయ్య నరేందర్ తదితరులు పాల్గొన్నారు.

## అయ్యప్ప స్వామి మహా పడిపూజలో పాల్గొన్న బిజెపి నేత అందెల శ్రీరాములు



బాలాపూర్, మేజర్ న్యూస్ (అక్టోబర్ 18): మహేశ్వరం నియోజకవర్గంలోని బడంగ్‌పేట్ మున్సిపల్ కార్పొరేషన్ బిజెపి సీనియర్ నాయకులు చిత్రం శ్రీనివాస్ ఆధ్వర్యంలో కర్మన్ ఘాట్ హరిహరక్షేత్రం వద్ద అయ్యప్ప స్వామి పదునెట్టాంబడి మహా పడిపూజ ఘనంగా నిర్వహించారు.ఈ కార్యక్రమానికి రంగారెడ్డి జిల్లా స్థానిక సంస్థల ఎన్నికల కన్వీనర్, మహేశ్వరం నియోజకవర్గ బిజెపి ఇన్‌చార్జ్ అందెల శ్రీరాములు ముఖ్య అతిథిగా హాజరై అయ్యప్ప స్వామి వారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం చిత్రం శ్రీనివాస్, శ్రీరాములుని శాలువాతో ఘనంగా సత్కరించి ఆశీర్వదించారు.

ఈ సందర్భంగా అందెల శ్రీరాములు మాట్లాడుతూ.. హిందూ ధర్మంలో వ్యక్తి నడవడిక, జీవన విధానానికి అయ్యప్ప దీక్ష ఒక మార్గదర్శకం, అని అన్నారు. దీక్ష సమయంలో పాటించే నియమ నిష్టలు మనసును శాంతింపజేసి భక్తి మార్గంలో నడిపిస్తాయి. దీక్ష అనంతరం కూడా హిందూ ధర్మ రక్షణ కోసం ఎల్లప్పుడూ సిద్ధంగా ఉండాలి" అని పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో బిజెపి కార్పొరేషన్ అధ్యక్షులు రాళ్లగూడెం రామకృష్ణా రెడ్డి, తుక్కుగూడ మున్సిపాలిటీ మాజీ అధ్యక్షులు రచ్చ లక్ష్మణ్, గురు స్వామి పాలుబాయ్ లక్ష్మణ్, బిజెపి సీనియర్ నాయకులు కుంటి భాస్కర్, అంకంగారి శ్రీనివాస్ గౌడ్, లక్ష్మణ్ తదితరులు పాల్గొన్నారు.

## దేశంలో సంపదను కొల్లగొట్టి ఉన్నోళ్లకు దానం చేస్తున్నారు

# ప్రజా పాలనలో నిర్బంధ పాలన పోవాలి...

### పెరుగుతున్న ధరలకు అనుగుణంగా కార్మికుల జీతాలు పెంచాలి



సీఐటీయూ జెండా ఆవిష్కరణ చేస్తున్న నాయకులు.

**పరిగి. మేజర్ న్యూస్ (అక్టోబర్ 18).** దేశంలో పెరుగుతున్న ధరలకు అనుగుణంగా కార్మికుల. జీతాలు పెంచాలని సీఐటీయూ రాష్ట్ర ఉపాధ్యక్షురాలు పి.జయలక్ష్మి డిమాండ్ చేశారు. శనివారం పరిగి పట్టణంలోనీ శ్రీనివాస్ హాలో సీఐటీయూ జిల్లా 4వ మహాసభల ప్రారంభమయ్యాయి. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ.....దేశంలో బీజేపీ 11 సంవత్సరాల కాలంలో కార్మిక చట్టాలకు, లేబర్ కోడ్లకు ప్రమాదం ఏర్పడిందన్నారు . ఉద్యోగ భద్రత లేదని, 80శాతం ఉద్యోగ కార్మికులకు ఉద్యోగ భద్రత కరువైందన్నారు. ధరలు పెరుగుతున్నా జీతాలు చాలడం లేదని అందుకు అనుగుణంగా జీతాలు పెంచాలని కోరారు. కార్మికుల బ్రతుకు భారమైందని అందుకు కేంద్ర ప్రభుత్వం కార్మికుల కుటుంబ అవసరాలకు రూ 26వేల కనీస వేతనాలు పెంచాలని, 60 సంవత్సరాల ఉద్యోగ భద్రత కల్పించాలని డిమాండ్ చేశారు. పనిభారం పెరుగుతుందని పోరాటాలు చేస్తుంటే వేధిస్తున్నారని కేంద్ర ప్రభుత్వం రూ.4628 నెలకు కనీస వేతనము నిర్ణయించిందని 8గంటల నుండి 12గంటల పనివిధానం అమలు చేస్తుందని అవేదన వ్యక్తం చేశారు. దేశ సంపదను కొల్లగొట్టి ఉన్నవారికే దానం చేస్తుందని ఆరోపించారు. విద్య వైద్యం కరెంటు ప్రవేటు చేస్తుందన్నారు. ప్రపంచ కార్మికులు ఏకం కావాలని కార్మిక వర్గం ఎదురు తిరగబడటానికి సిద్ధం కావాలని పిలుపునిచ్చారు. అనంతరం సీఐటీయూ రాష్ట్ర కార్యదర్శి ఈశ్వర్ రావు మాట్లాడుతూ..కాంగ్రెస్ ప్రభుత్వం ప్రవేశ పెట్టిన మానిఫెస్టో అమలు చెయ్యాలన్నారు. రెగ్యులర్ జీతాలు ఇవ్వాలని, పోరాడి తెచ్చుకున్న 29 లేబర్ కోడ్ లని అమలు చెయాలని కోరారు.

రూ.కోటి 24లక్షమంది కార్మికులు ప్రభుత్వ రంగ సంస్థలు లలో పనిచేస్తున్నాం అందరికీ సమాన హక్కులు కోసం పోరాటాలకు కోట్లాడేందుకు సన్నదం కావాలనీ పిలుపునిచ్చారు. బీజేపీ ఆరెస్సెస్ మతం పేరుతో కార్మిక వర్గంను చీల్చుతున్నారని విభజించు పాలించు అనే విభజన పాలన తెస్తున్నారని తెలిపారు. అందుకు ఈ కార్మిక కర్షక మతోన్మాద శక్తిలను తరిమి కొట్టాలన్నారు .స్థానిక సంస్థల ఎన్నికలలో కమ్యూనిస్టు ఎర్రజండ లౌకిక ప్రజాస్వామ్య శక్తులకు గెలిపించాలని కోరారు. ఈ కార్యక్రమంలో సీఐటీయూ యూనియన్ జిల్లా అధ్యక్ష కార్యదర్శులు ఆర్ మహిపాల్, రామక్రిష్ణ, శ్రీనివాస్, చంద్రయ్య, నర్సమ్మ, మంగమ్మ, అమృత, అనే జంగమ్మ, యాదమ్మ, కిష్టయ్య, శంకర్, రాజు,నవీన్, సుదర్శన్, సతీష్, అక్బర్, తదితరులు పాల్గొన్నారు.



# బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు సాధిస్తాం :ఎమ్మెల్యే టిఆర్ఆర్

### బీసీలకు 42శాతం రిజర్వేషన్ల కోసం చేపట్టిన బంద్ కు మద్దతు

పరిగి. మేజర్ న్యూస్ (అక్టోబర్ 18). బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు సాధిస్తామని పరిగి ఎమ్మెల్యే డాక్టర్ టి రాం మోహన్ రెడ్డి అన్నారు. బీసీలకు 42శాతం రిజర్వేషన్ల కోసం శనివారం చేపట్టిన బంద్ కు ఆయన మద్దతు తెలిపారు . ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ....బీసీల హక్కుల సాధన కోసం కాంగ్రెస్ పార్టీ ఎల్లప్పుడూ కట్టుబడి ఉంటుందని, బీసీ వర్గాల సామాజిక న్యాయం కోసం పోరాటం కొనసాగిస్తామని తెలిపారు. జనాభా ప్రాతిపదికన రిజర్వేషన్లు ఇవ్వాలనే బీసీల న్యాయమైన డిమాండ్‌కి కాంగ్రెస్ ప్రభుత్వం కట్టుబడి ఉందన్నారు. బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు కల్పించేందుకు కాంగ్రెస్ ప్రభుత్వం ప్రయత్నిస్తోందన్నారు. బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు సాధించి తీరుతామన్నారు. బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు అనేది రాహుల్ గాంధీ కల అని, రిజర్వేషన్లు సాధించేందుకు ఎంతటి పోరాటమైనా చేస్తామని పేర్కొన్నారు. బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు కల్పించాలని డిమాండ్ చేస్తూ ఢిల్లీలోని జంతర్ మంతర్ వద్ద కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో భారీ ధర్నా నిర్వహించారని ఇట్టి కార్యక్రమానికి తెలంగాణ సీఎం రేవంత్ రెడ్డి, టీపీసీసీ అధ్యక్షులు మహేష్ కుమార్ గౌడ్‌తో పాటు దేశవ్యాప్తంగా ఉన్న ఎన్డీఏ కూటమికి చెందిన ఎంపీలు



పాల్గొన్నారని గుర్తుచేశారు.. రాహుల్ గాంధీ గారు భారత్ జోడోయాత్ర ద్వారా ప్రజలను నేరుగా కలుసుకొని వారి ఆర్థిక,సామాజిక పరిస్థితులను పరిశీలించారనీ. ఈ అనుభవాల ఆధారంగా బీసీలకు రాజకీయ, ఆర్థిక, విద్యాపరంగా రిజర్వేషన్లు కల్పించాలని నిర్ణయం తీసుకున్నారని తెలిపారు. అందుకు తెలంగాణ రాష్ట్రాన్ని రోల్ మోడల్‌గా చేసేందుకు నిర్ణయం తీసుకున్నట్లు పేర్కొన్నారు. బిజెపి ప్రభుత్వం బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు ఇవ్వకుంటే, కేంద్రంలో మోడీని గద్దె దించి, రాహుల్ గాంధీని ప్రధానమంత్రి చేసుకుని ఆ 42 శాతం రిజర్వేషన్లను అమలు చేయిస్తామన్నారు.

# విద్యార్థులు విద్యతో పాటు క్రీడా నైపుణ్యం పెంపొందించుకోవాలి

### సంస్కృతి ఇంజనీరింగ్ కళాశాల ప్రిన్సిపాల్ ప్రొఫెసర్ జానకి రాములు

**ఘట్‌కేసర్, మేజర్ న్యూస్(అక్టోబర్, 18):**

విద్యార్థులు విద్యతో పాటు క్రీడా నైపుణ్యతను పెంపొందించుకోవాలని సంస్కృతి ఇంజనీరింగ్ కళాశాల ప్రిన్సిపాల్ ప్రొఫెసర్ జానకి రాములు అన్నారు. ఘట్కేసర్ మున్సిపాలిటీ పరిధి కొండాపూర్ సంస్కృతి ఇంజనీరింగ్ కళాశాల ఆవరణలో మై భారత్, కళాశాల ఎన్ఎస్ఎస్ విభాగం సంయుక్తంగా రెండు రోజుల పాటు జరిగిన బ్లాక్ లెవల్ స్పోర్ట్స్ మీట్ 2025 క్రీడాపోటీల ముగింపు సందర్భంగా ఆయన మాట్లాడుతూ యువతకు క్రీడా నైపుణ్యత యువతకు ఎంతో అవసరమని గుర్తు చేశారు. బాలికల విభాగం 100 మీటర్ల పరుగు పందెంలో కె ఆర్ ఐ టి మొదటి బహుమతు సాధించగా విబిఐటి



ద్వితీయ బహుమతి సాధించారు. బాలుర విభాగంలో విబిఐటి మొదటి బహుమతి సాధించగా ద్వితీయ బహుమతి బ్రిలియంట్ కళాశాల సాధించింది. వాలీబాల్ బాలుర విభాగంలో మొదటి బహుమతి విబిఐటి, రెండవ బహుమతి సంస్కృతి ఇంజనీరింగ్ కళాశాల సాధించింది. కబడ్డీ బాలుర విభాగంలో శ్రీనిధి కళాశాల మొదటి స్థానం, విబిఐటి రెండవ స్థానంలో నిలిచాయి. షాట్ పుట్ బాలుర విభాగంలో హిట్స్ మొదటి స్థానం, శ్రీనిధి రెండవ స్థానంలో నిలిచాయి. స్కిప్పింగ్ అమ్మాయిల విభాగంలో విబిఐటి మొదటి స్థానం రెండవ స్థానంలో విజ్ఞాన్ ఉమెన్స్ కళాశాల నిలిచింది. విజేతలకు ప్రిన్సిపాల్ జానకి రాములు చేతుల మీదుగా బహుమతులు ప్రధానం చేశారు.

## ఘణపురం శివాలయం ప్రారంభోత్సవానికి

# గవర్నర్‌కి ఆహ్వానం

### పిఎన్పిఎస్ వ్యవస్థాపక అధ్యక్షులు రాఘవేందర్ గౌడ్ గౌడ్



**కుల్కచర్ల, మేజర్ న్యూస్ (అక్టోబర్ 18)**
తెలంగాణ రాష్ట్ర గవర్నర్ జిష్ణు దేవ్ వర్మకి దీపావళి సందర్భంగా పరిగి నియోజకవర్గ పరిరక్షణ సమితి వ్యవస్థాపక అధ్యక్షుడు, జాట్ వికారాబాద్ జిల్లా అధ్యక్షుడు ఘనపూర్ రాఘవేందర్ గౌడ్ శనివారం మధ్యాహ్నం భాగ్యనగర్‌లోని రాజ్ భవన్‌లో గవర్నర్ జిష్ణు దేవ్ వర్మని మర్యాద పూర్వకంగా కలిసి ముందస్తు శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా కుల్కచర్ల మండలంలోని గణపురంలో నిర్మిస్తున్న శివాలయం మందిర ప్రారంభం, గోశాల ప్రారంభ కార్యక్రమానికి రావాలని ఆహ్వానించారు. దీనికి స్పందించిన గవర్నర్ సమయాన్ని బట్టి తెలియజేస్తానని తెలిపినట్లు చెప్పారు. గో సేవ చేయడం దైవ సేవ చేయడంతో సమానం అని గవర్నర్ తెలిపారు. ఈ కార్యక్రమంలో జర్నలిస్ట్ అసోసియేషన్ ఆఫ్ తెలంగాణ రాష్ట్ర అధ్యక్షులు బాలస్వామి, ఘనపూర్ యువజన సంఘాల నాయకులు దండు శివ ఉన్నారు.

## గాలికుంటు నివారణ టీకాలు తప్పకుండా వేయించుకోవాలి: మండల పశువైద్యాధికారి గీత



**మోమిన్ పేట్ ,మేజర్ న్యూస్ (అక్టోబర్ 18):** గ్రామాలలోని మూగజీవాల రైతులు, పశుకాపరులు తప్పకుండా గాలికుంటు నివారణ టీకాలు వేయించుకోవాలని పశువైద్యాధికారి గీత తెలిపారు. శనివారం మోమిన్ పేట్ ,ఎన్కతల గ్రామాలలో గాలికుంటు నివారణ టీకాలు పశువులకు వేయించా రు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ....రైతులందరూ తప్పకుండా పశువులకు టీకాలు వేయించుకోవాలని సూచించారు. పశువులు అనారోగ్యానికి గురి కాకుండా వ్యాధి నివారణ టీకాలు వేయించాలని తెలిపారు. వైద్యుల సలహాలు, సూచనలు పాటించాలని తెలిపారు.ఈ కార్యక్రమంలో ఎస్.కె మహమూద్, కె. మల్లేశం ఎల్ ఎస్ ఏ పశువైద్య సిబ్బంది, రైతులు పాల్గొన్నారు.

## ఉద్దమర్రి శ్రీ విష్ణు శివాలయంలో అన్నదానం

### వజ్రేష్ యాదవ్ పుట్టినరోజు సందర్భంగా ప్రత్యేక పూజలు



**శామీర్ పేట, మేజర్ న్యూస్ (అక్టోబర్ 18) :**
మేడ్చల్ జిల్లా మూడు చింతలపల్లి మున్సిపాలిటీ ఉద్ద మర్రి గ్రామంలోని శ్రీ విష్ణు శివాలయంలో ప్రతి శనివారం నిర్వహించే అన్నదాన కార్యక్రమం ఈ వారం కూడా భక్తి శ్రద్ధలతో జరిగింది. మేడ్చల్ నియోజకవర్గ కాంగ్రేస్ ఇన్‌ఛార్జ్ తోటకూర వజ్రేష్ యాదవ్ పుట్టినరోజు ఆదివారం) సందర్భంగా ఆలయ కమిటీ ఆధ్వర్యంలో ప్రత్యేక పూజలు నిర్వహించి, అనంతరం అన్నదానం చేపట్టారు. ఈ కార్యక్రమంలో ఆలయ చెర్మన్ ఉమామహేశ్వరి, మూడు చింతలపల్లి మున్సిపాలిటీ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు దోసకాయల వెంకటేష్, పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

దోసకాయల వెంకటేష్ మాట్లాడుతూ...
"మా నాయకుడు వజ్రేష్ యాదవ్‌కు స్వామివారి ఆశీర్వాదాలు ఉండాలని కోరుకుంటున్నాం. ఆయన ప్రజాసేవా తత్పరతతో ప్రజల మనసులో నిలిచిపోయారు," అని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఉద్దె మర్రి గ్రామ కాంగ్రెస్ అధ్యక్షులు తుంకి వెంకటేష్, మున్సిపాలిటీ కాంగ్రెస్ నాయకులు బండి జగన్నాథం, నేమురి విష్ణు గౌడ్, పట్టా బాల్ నర్సింహా, పెద్ది వెంకట్ రెడ్డి, ప్రభాకర్ రెడ్డి, కిసరి నర్సిములు, రాజేంద్ర ప్రసాద్ గౌడ్, వేణుగోపాల్, శ్రీకాంత్ గౌడ్, లక్ష్మణ్ తదితరులు పాల్గొన్నారు.భక్తి వాతావరణంలో సాగిన పూజలు... స్వామివారి నామస్మరణతో గగనం మార్మోగింది.